సూర్య దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం | 11 | మార్చి | 2025 | పేజీలు : 20



## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



4 లో




# మింగేస్తున్నారు!

- ఉమ్మడి జిల్లాలో పెరిగిన మాత్రల వినియోగం
- కాఫీ టీ కి బదులు మాత్రలు
- బీపీ, మధుమేహం గుండె సంబంధిత రోగలే అధికం
- జోరుగా ఫార్మసీ వ్యాపారం
- కోట్లలో ఆదాయం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 10, మేజర్ న్యూస్: నిద్ర నుండి లేవగానే మాత్రలతో ప్రారంభం అవుతుంది. ఉమ్మడి జిల్లాలో మాత్రల వినియోగం పెరగడంతో ఫార్మసి వ్యాపారం కోట్లలో సాగుతుంది. ఉమ్మడి జిల్లాలో మందుల వ్యాపారం మూడు మాత్రలు ఆరు ఇంజక్షన్లుగా విరాజిల్లుతోంది. జబ్బులు చాప కింద నీరులా విస్తరిస్తున్నాయి. బీపీ, షుగర్, శ్వాస కోస తదితర వ్యాధులు, గుండె సంబంధిత వ్యాధులు పట్టి పీడిస్తున్నాయి. ఈ వ్యాధులు ఉన్న వారి సంఖ్య పెరగడంతో మందులు, మాత్రల వినియోగం మిగతా 2లో..

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం

100 శాతం శాంతి భద్రతలను కాపాడుతాం

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



4 లో



7 లో

## ఓసి త్రీ వల్ల సర్వం కోల్పోయాం

- మా గ్రామాన్ని తరలించి న్యాయం చేయండి
- గ్రామస్తులకు నచ్చజెప్పిన సింగరేణి జిఎం పోలీసు అధికారులు
- నెల రోజుల వ్యవధి ఇవ్వాలని గ్రామస్తులకు అధికారుల విజ్ఞప్తి
- అధికారుల హామీతో ఆందోళన విరమించిన గ్రామస్తులు

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు

8 లో



## సురేఖ మండల సమాఖ్య కు ఆర్టీసీ బస్సు



3 లో

## వేడెక్కనున్న కొమ్మాల జాతర



ప్రభబండ్ల ఏర్పాట్లపై పలు పార్టీల నిమగ్నం

కాక రేపనున్న రాజకీయ ప్రభబండ్లు

ఒకే పార్టీ నుండి మూడు ప్రభ బండ్లు ?



# మింగేస్తున్నారు!

మొదటి పేజీ తరువాయి..

కూడా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గణనీయంగా పెరిగింది. జ్వరమొచ్చినట్లు అనిపిస్తే చాలు చాలా మంది పారాసిటమాల్ టాబ్లెట్ వేసుకుంటున్నారు. మరో వైపు కొందరు పరగడుపునే యాంటీ బయాటిక్ అధిక మోతాదులో మింగేస్తున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో బయాటేక్ మాత్రల అమ్మకాలు కూడా ఉమ్మడి జిల్లాలో పెరిగినట్లు మెడికల్ వ్యాపారులు పేర్కొంటున్నారు. దగ్గు, జలుబు లేదా గతంలో వైద్యుడు సూచించిన మందు బిళ్లలు తెచ్చుకొని ఎడా పెడా వాడేస్తుంటారు. కానీ ఇలా మాత్రలు ఇష్టానుసారం వాడటం వల్ల అసలుకే ఎసరు వస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వైద్యుడి సలహా లేకుండా మాత్రలు వేసుకోకూడదని సూచిస్తున్నారు. ఆరోగ్య నియమాలు పాటిస్తే జబ్బులన్నీ అదుపులోకి వస్తాయని చెబుతున్నారు. కానీ జనం మాత్రం అనవసర భయాలతో ముద్దకు ముందే మాత్ర మింగుతున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఫార్మసి వ్యాపారం జోరుగా సాగి కోట్లలో ఆదాయం వస్తందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి.

## కోట్లలో వ్యాపారం...

జీవన శైలిలో మార్పులు మనిషి జీవితాన్ని నాశనం చేస్తున్నాయనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఆహార నియమాలు పాటించకపోవడం చెడు అలవాట్ల కు బానిస కావడంతో వ్యాధులు కబళిస్తున్నాయి. ఆలాగే ఆరోగ్య సుత్రాల పై ఆవగాహన లేని కారణంగా చాలా మంది విచ్చల విడిగా మాత్రలు మింగేస్తున్నారు. తిండి కంటే ముందే మాత్రలు మింగేస్తున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుంది. అందువల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజుకు కోట్ల లో ఫార్మసి వ్యాపారం జరుగుతోంది.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన వినతులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 114 వినతులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లకు అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతులు అందజేసిన ప్రజలు జిల్లా కలెక్టర్, అధికారులను కోరారు. వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందజేసిన వినతులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసీల్దార్లు పాల్గొన్నారు.



# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకం




### మహిళలు సమానత్వంతో పాటు ఐక్యత కలిగి ఉండాలి

### వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళల గణనీయాభివృద్ధి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ₹అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని, జ్యోతి ప్రజ్వలన గావించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 80 శాతం వరకు మహిళలే జిల్లా అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధిలో వారి కృషి ఎంతో ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. మహిళలు ఇంటా, బయట సమానత్వంతో పాటు ఏకత్వంతో జీవితంలో ముందుకు వెళ్ళాలన్నారు. బాలికలు అంటే చిన్నచూపు చూడటం మానేయాలన్నారు. ఆడ, మగ మధ్య వ్యత్యాసం చూడకూడదన్నారు. వ్యాపార, వృత్తి, ఉపాధి రంగాల్లో మహిళ పాత్ర గణనీయమని, మహిళలు ఆర్థికాభివృద్ధి కలిగి ఉండాలని, ప్రతి ఆడపిల్లను తమ తల్లితండ్రులు ఖచ్చితంగా చదివించాలని, వారికి అండగా నిలవాలని తెలిపారు. అదే విధంగా మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని, వ్యక్తిగత, ఉద్యోగరీత్యా జీవితంలో సమతుల్యత పాటించాలన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. అలాగే ఆర్బీఎస్కేల



ద్వారా చేపట్టిన స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కళ్లజోళ్లను అందించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఐడీఓసీని నిత్యం పరిశుభ్రంగా ఉంచుతున్న మహిళా శానిటేషన్ సిబ్బందిని, మున్సిపల్ మహిళా పారిశుధ్య కార్మికులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులను, ఉత్తమ మహిళా ఉద్యోగులను ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్ర షా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఫ్లోరెన్స్, డీపీఓ స్వరూప, డీఆర్డిఏ వసంత, డిప్యూటీ జెడ్పీ సీఈవో సరిత, డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, టీజీవోస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ ఖాజా షరీఫ్, సీడీపీవో రమాదేవి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ హెచ్. శారద, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతం గా ప్రజా ఫిర్యాదులను పరిష్కరించండి

### బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాఖడే

### ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించిన కమిషనర్

వరంగల్ ప్రతినిధి మార్చి10 మేజర్ న్యూస్(సూర్య): ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వేగవంతం గా పరిష్కరించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాఖడే అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి





విజ్ఞప్తులను స్వీకరించి పరిష్కారనిమితం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్. 23,హెల్త్ సానిటేషన్ 10,ప్రాపర్టీ టాక్స్(రెవెన్యూ) 11,టౌన్ ప్లానింగ్.38,మంచినీటి సరఫరా 07, హార్టికల్చర్ 01 లు కలిపి మొత్తం 90 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్,డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్,పన్నుల అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# వేడెక్కనున్న కొమ్మాల జాతర

- ప్రభబండ్ల ఏర్పాట్లపై పలు పార్టీల నిమగ్నం
- కాక రేపనున్న రాజకీయ ప్రభబండ్లు
- ఒకే పార్టీ నుండి మూడు ప్రభ బండ్లు ?
- జాతరలో బహిర్గతం కానున్న వర్గపోరు

గీసుగొండ మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య): హోలీ పండుగ సందర్భంగా ప్రారంభం కానున్న కొమ్మాల జాతర ఈసారి రాజకీయ ప్రభ బండ్లతో వేడెక్కనున్నట్లు తెలుస్తుంది.కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజెపి,సీపీఎం,ఎంసీపీఐ పార్టీలు కొమ్మాల జాతరకు రాజకీయ ప్రభబండ్లు సిద్ధం చేస్తున్నాయి.కాగా మండలంలో అధికార పార్టీలో మాత్రం గ్రూప్ వార్ కొనసాగుతుంది. ఎలాగైనా తమ సత్తా ఏంటో చూపించాలన్న సంకల్పంతో గ్రూప్ రాజకీయాలకు జాతర వేదికగా మారనుంది.రాజకీయ ప్రభ బండ్లు ఏర్పాటు చేసి తమ రాజకీ య బలం ఏంటో నిరూపించుకోవాలని పలు పార్టీలకు చెందిన నాయకులు వేచి చూస్తున్నారు. అధికార పార్టీలో మాత్రం ప్రస్తుతం మూడు వర్గాలు కొనసాగుతున్నాయి. అందులో రెండు వర్గాలు కలిసినట్టే ఉన్నట్టు ఉంటాయి.మూడు రాజకీయ ప్రభ బండ్లతో నాయకులు,కార్యకర్తలు ఒకరిని మించి ఒకరు పోటీపడి సిద్ధం చేస్తున్నారు.కొమ్మాల జాతర అంటేనే రాజకీయ ప్రభ బండ్ల ప్రదర్శనకు పోటీగా మారుతుంది.జాతర సందర్భంగా ఏర్పాటు చేసే రాజకీయ ప్రభ బండ్లు ఒక విధంగా ఆకర్షణీయం కాగా





మరోవైపు పరస్పరం రాజకీయ ఆధిపత్యం కోసం ఈ జాతరను వేదికగా వినియోగించుకోవడం దశాబ్దాలుగా వస్తోంది.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రాజకీయ ప్రభబండ్ల ప్రభావం పడనున్నట్లు తెలుస్తుంది.గ్రూప్ రాజకీయాలు ఇలానే కొనసాగుతాయా? అందరూ ఒక్కటవుతారా?మలుపులు తిరుగుతాయో వేచిచూడాలి.

## నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం



గీసుగొండ మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య): ఎలుకుర్తి గ్రామానికి చెందిన బూసాని సమ్మక్క, మంద రమేష్ (గడ్డం),బాశబోయిన రవి ఇటీవలే మరణించారు.విషయం తెలుసుకున్న ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి రూ.5వేల చొప్పున మూడు కుటుంబాలకు రూ.15వేల ఆర్థిక సహాయాన్ని మండల నాయకులు అల్లం మర్రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వీరగొని రాజ్ కుమార్ అందచేశారు.ఈ కార్యక్రమంలో బొడిగె శోభన్ బాబు, గుడిపల్లి ఇంద్రసేనారెడ్డి,బోయిని స్వామి, కర్ణా సాగర్, అయిలోని జేపాల్ రెడ్డి, మురిగె రాజమల్లు,పోటు సాంబ రెడ్డి, బోయిని రాజు,శంకర్,నాగరాజు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ



గీసుగొండ మర్చి 10 మేజర్ న్యూస్ (సూర్య)కొమ్మాల గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సీపీఎం నాయకులు తొగటి బ్రహ్మచారి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్,పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు సాధించాలని బ్రహ్మచారి విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సురేఖ మండల సమాఖ్య కు ఆర్టీసీ బస్సు



శాయంపేట, మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళ శక్తి పథకం కింద శాయంపేట మండలంలోని సురేఖ మండల సమాఖ్య సంఘ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాదులో శనివారం బస్సును మండల సమాఖ్య సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సురేఖ మండల సమాఖ్య ఏపిఎం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం కింద జిల్లాలోని ఆయా మండలాల సురేఖ మండల సమాఖ్య సభ్యులకు అందించేందుకు మంజూరైన ఐదు బస్సులలో శాయంపేట మండలానికి అరుదైన అవకాశం లభించడం సంతోషకరమన్నారు. బస్సు కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం మండల సమాఖ్య కు 30 లక్షల రూపాయలను అందజేయగా మిగతా ఖర్చులను సమాఖ్య భరించాల్సి ఉంటుందని తెలిపారు. మండల సమాఖ్య కు అందించిన బస్సును పరకాల డిపోకు కేటాయించగా అద్దె రూపంలో ప్రతినెల 77,200 రూపాయలను సురేఖ మండల సమాఖ్య కు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. శాయంపేట సురేఖ మండల సమాఖ్య సభ్యులకు ఆర్టీసీ బస్సు అందజేయడంతో మండల సమైక్య సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సురేఖ మండల సమాఖ్య కార్యదర్శి కర్రు శిరీష, తుమ్మ లావణ్య, కోశాధికా ఎండి అవేద పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళాల సేకరణ



పర్వతగిరి (మార్చి 10 )సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం వడ్లకొండలో రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కొరకు కీర్తిశేషులు కొంగ సమ్మయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె గాడి పెళ్లి స్వరూప రాజేశ్వరరావు కూతురు హర్షశ్రీ వెంకటేష్ లు తమ వంతు సహాయంగా 25 వేల నూట పదహారాలు ఇచ్చినారని వడ్లకొండ మాజీ సర్పంచ్ రాజు యాదవ్ తెలిపారు ఆ కుటుంబ సభ్యుల్ని ఆ భగవంతుడు ఎల్లవేళలా చల్లగా చూడాలని కోరుకున్నారు.



## దుగ్యాల వసంతరావు కుటుంబానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శ

పర్వతగిరి (మార్చి 10) సూర్య న్యూస్ : పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దుగ్యాల వసంతం సోమవారం 12 గంటలకు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు .మృతికి గల కారణాలను దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ఎంజీఎం కు పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతి చెందిన దుగ్యాల వసంతం కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు కుటుంబ సభ్యులను ఓదార్చారు .



# గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 10 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన జిల్లాలో ఉన్న సందర్భంగా ఏర్పాట్ల పై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం తెలంగాణ గవర్నర్ దత్తత తీసుకున్న జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామమునకు వస్తున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని,





అనంతరం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకుంటారని అన్నారు. గవర్నర్ పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయాలని ఆదేశించారు. షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామంలో పరిశుభ్ర పనులు చేపట్టాలని, అతిథి గృహంలోని గదులను శుభ్రం చేయాలని, శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. గవర్నర్ పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఎటువంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ములుగు, తాడ్వాయి మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఎంపీఓ లు, తదితరులు పాల్గొన్నారు.




## సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



స్టేషన్ ఘనపూర్, మార్చి 10,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో పర్యటన నేపథ్యంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,డీసీపీ రాజ మహేంద్ర నాయక్ ఘన్ పూర్ డివిజినల్ పోలీస్ అధికారులతో కలిసి శివునిపల్లి గ్రామ పాలకుర్తి రోడ్డులోని స్థలాన్ని సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా పబ్లిక్ మీటింగ్ సంబంధించి పోలీస్ పార్కింగ్ స్థలాలు, హెలిప్యాడ్, పరిశీలించడంతో పాటు సి.యం కల్పించాల్సిన భద్రత ఏర్పాట్లు, పోలీస్ బందోబస్త్ పై పోలీస్ కమిషనర్ క్షేత్రస్థాయి లో పరిశీలించి సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ భీమ్ శర్మ,అంబటి నర్సయ్య, సీఐలు వేణు,శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి

**ఈ నెలాఖరు వరకే 25 శాతం రాయితీ గడువు వర్తిస్తుంది**

**ఎల్అర్ఎస్ కట్టడం వలన ప్లాట్లకు రక్షణ**

**వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు**

**డాక్టర్ సత్య శారద,పి. ప్రావీణ్య**



వరంగల్ ప్రతినిధి మార్చి10 మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీ సదుపాయాన్ని లేఅవుట్,నాన్ లేఅవుట్ పాట్ల యజమానులు, డెవలపర్లు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్,హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,పి.ప్రావీణ్య లు అన్నారు.సోమవారం హనుమ కొండ లోని కుడా కార్యాలయంలో వారు జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖాడే,సంబంధిత శాఖల అధికారుల తో కలిసి ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు,సర్వేయర్లు, యజమానులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. 26 ఆగస్టు 2020 కు ముందు రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కచ్చా లేఔట్ చేసిన వారు, వాటిలో ప్లాట్ లు తీసుకున్న ఎల్ఆర్ఎస్ కు వచ్చిన దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించు కొనేలా అవగా హన కల్పించాలని పేర్కొన్నారు.రెగ్యులరైజ్ చేసుకోవడానికి 25 శాతం రాయి తితో ఈ నెలాఖరు (మార్చి 31) వరకే ప్రభుత్వం గడువు కల్పించిందని అన్నారు. గడువు పొడగింపు ఉండదని,కల్పిస్తున్న రాయితీ ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.లే అవుట్ లు చేసిన వారు, ఓనర్లు, రైటర్ లు, బిల్డర్లు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి సమాచారం,అవగాహన కల్పించి సకాలంలో ఎల్.ఆర్.ఎస్. చేయించుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలకు అవగాహన లేకపోవడం లేదా సమాచారం లేకపోవడం వల్ల సద్వినియోగం చేసుకోకుంటే రేపటినాడు ఎప్పుడైనా ఎల్.ఆర్.ఎస్ ఆమోదం లేని ప్లాటు పై ఇల్లు కట్టుకోవాలంటే అప్పటి ప్లాట్ వాల్యూ పై ప్రో రేటా ఫీజు తో పాటు 14 శాతం పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలియజేశారు.నిషేధిత స్థలం లేదా చెరువు,కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు.ఏదేని కారణం చేత ఎల్.ఆర్.ఎస్. తిరస్కరణకు గురి అయితే చెల్లించిన డబ్బుల నుంచి 10 శాతం ప్రాసెసింగ్ ఫీజు కింద మినహాయించుకొని మిగిలిన 90 శాతం డబ్బులు తిరిగి ప్లాటు యజమాని ఖాతాలో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఎల్.ఆర్.ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లే అవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవాలనుకున్న ఎల్. ఆర్ ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలియజేశారు. అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, బిల్డర్లు, లే అవుట్ ప్లానర్ ప్లాటు యజమానులతో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేవిధంగా చూడాలని కోరారు. జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పాత ప్లాట్ల కు సంబంధించి ఎల్ ఆర్ ఎస్ కట్టాలనుకుంటే రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రక్రియ పూర్తయిన తర్వాత సంబంధిత సమాచారం కార్పొరేషన్ కు చేరుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ఎల్ ఆర్ ఎస్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే బల్దియా అధికారుల దృష్టికి తీసుకువస్తే సహకరిస్తారని అన్నారు.ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ చేసుకోవడంపై డెవలపర్లు, ప్లాట్ల యజమానులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్లు, కమిషనర్ నివృతి చేశారు. ఈ సమావేశంలో కుడా పిఓ అజిత్ రెడ్డి,సిటీ ప్లానర్ రవీందర్,జిల్లా రిజిస్ట్రేషన్ అధికారి, సంబంధిత శాఖల అధికారులతో పాటు లేఅవుట్ ,నాన్ లేఅవుట్ యజమానులు డెవలపర్లు, టౌన్ ప్లానర్ లు,లే అవుట్ రైటర్ లు, బిల్డర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి

# వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 10,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ, లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీరబ్రహ్మాచారి లతో కలసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీ లించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,లేనిపక్షంలో సంబం ధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధి కారులకు సూచించారు. సోమవారం డోర్నకల్ మండలం,బూర్గపహాడ్ గ్రామానికి చెందిన అప్పారావు గ్రామంలో ఉన్న రావి చెట్టు వ్రేళ్ళ వలన తమ ఇల్లు పగుళ్లు వస్తున్నాయని వెంటనే పరిష్కరించాలని దరఖాస్తు చేశారు.మహబూబాబాద్ మండలం బేతోలు కూ చెందిన భూక్యా బుజ్జి, భూమి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు చేశారు.కురవి మండలం కందికొండ గ్రామానికీ చెందిన చిలుకపెల్లి ముత్తిలింగం, స్వాతంత్ర సమరయోధులకు ఇళ్ల స్థలాలు వ్యవసాయ భూమి ఇవ్వాలని దరఖాస్తు చేశారు. వ్యవసాయ శాఖ 3, డిపిఓ 3, డి ఆర్ డి ఓ 4, ఎస్టీ వెల్ఫేర్ 3, ఎంపీడీవో బయ్యారం 5, డోర్నకల్ 3, మహబూబాబాద్ 3, తహసిల్దార్ కేసముద్రం 4, మహబూబాబాద్ 3, తదితర విభాగాలకు చెందిన (84) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డిఈఓ ఏ. రవిందర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ నరసింహమూర్తి, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, డి పి ఓ హరి ప్రసాద్, డి ఎం కృష్ణవేణి, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేశి రామ్ నాయక్, జిఎం ఇండస్ట్రీస్ సత్యనారాయణ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# జిల్లాకు అరుదైన గౌరవం

### రాణి రుద్రమదేవి జాతీయ అవార్డుకు ఎంపికైన ఆక్స్ ఫర్డ్ చైర్మన్

### వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా

### అందుకున్న అవార్డు, ప్రశంస పత్రాలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 10 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లాకు అరుదైన గౌరవం దక్కింది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్, సోషల్ జస్టిస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో రాణిస్తున్న 30 మంది మహిళామణులను రాణి రుద్రమదేవి జాతీయ అవార్డును ప్రకటించారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లా నుంచి ఏకైకంగా ఆక్స్ ఫర్డ్ పాఠశాల చైర్మన్ సంగీత-కరణ్ రాణి రుద్రమదేవి అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం వరంగల్ నగరంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మల దేవి చేతుల మీదుగా సంగీత కరణ్ అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకున్నారు. 2013లో ఆక్స్ఫర్డ్ పాఠశాలను స్థాపించి భూపాలపల్లి పరిసర ప్రాంతాల పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అందిస్తున్నారు. వీటితోపాటు క్రీడారంగంలో సైతం విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో మానసికోల్లాసాన్ని నింపుతున్నందుకుగాను ఈ అవార్డును ఇస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. కాగా ఈ అవార్డు రావడం పట్ల వివిధ పాఠశాలల చైర్మన్లు అధ్యాపక బృందావనం హర్షం వ్యక్తం చేయగా ఆక్స్ ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ కరుణాకర్ సార్ మరియు డైరెక్టర్ శ్రీనివాస్ గారు, అధ్యాపక బృందం ఆక్స్ఫర్డ్ అధ్యాపకుల అవార్డు గ్రహీత సంగీత కరణ్ లను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

### అధికారులు ప్రతి రోజు సమయపాలన

### తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్౽ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులందరితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్౽ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించి, మార్చి 31 వరకే రాయితీ వర్తిస్తుందని ప్రతి దరఖాస్తుదారుడికి ఫోన్ చేసి రాయితీని వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి నివారణకు నీటి వనరులపై క్షుణ్ణంగా సమీక్షించి, నీటి వనరుల మరమ్మతులు పూర్తిచేయాలని, అలాగే తాగునీటి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని తెలిపారు. 12 మండలాల్లోని ఎంపిక చేసిన మోడల్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తగు చర్యలు చేపట్టాలని, వీటి నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా ఐడీఓసీ పరిసరాలను, అన్ని శాఖల కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జలుబు, దగ్గు, జ్వరం వంటివి విజృంభించకుండా తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని, ఫ్లోర్ వారీగా కమిటీలను నియమించామని, అందుకు అనుగుణంగా శుభ్రతా చర్యలు చేపట్టాలని, జిల్లా, మండల స్థాయి కార్యాలయాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. అన్ని శాఖల కార్యాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని ఖచ్చితంగా వేయాలని, ప్రతి రోజూ సమయపాలన పాటించాలన్నారు. ఎవరైనా ఈ నియమాలను అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ ఆర్డీఓ గోపీరాం, డీఆర్డీఓ వసంత, సీపీఓ పాపయ్య, డీపీవో స్వరూప, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఏఓ రామారావు నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు





# గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలను అందించాలి

తొర్రూర్ మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య) : . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలల బకాయి వేతనాలు వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలని, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవిఅన్నారు. సోమవారం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ ప్రమీల కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల మొదటి తారీఖున గ్రామపంచాయతీ ఉద్యోగులకు వేతనాలు అందిస్తానని ఇచ్చిన హామీ విస్మరించారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి వారంలో ఇస్తున్నట్టుగా గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఎందుకు ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు. జీపీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించటం లేదన్నారు. . సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని కోర్టు ధిక్కరణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ పెరిగిన జనాభా అనుగుణంగా సిబ్బంది సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, సహాయ కార్యదర్శి పైడిపాల ప్రమోద్, మండల నాయకులు యనమాల శ్రీధర్, గుంశావళి సురేందర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

## ఎమ్మెల్యే జిఎస్ఆర్

శాయంపేట, మార్చి10, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూపాలపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గంట సత్యనారాయణ రావు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో 10 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ఇండ్లు లేని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పథకంలో ఇండ్లను మంజూరు చేస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మం





జూరు అయిన లబ్ధిదారులకు దశలవారీగా బిల్లులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు అయిన దొడ్డి జమున శంకర్ లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువా కప్పి అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఎమ్మెల్యే జిఎస్ఆర్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, తెలంగాణ రాష్ట్ర కార్మిక మినిమం వేజెస్ బోర్డు మెంబర్ బాసాని చంద్రప్రకాష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి నాయకులు వైనాల కుమారస్వామి, కట్టయ్య, నిమ్మల మహేందర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ హవా కొనసాగుతుంది

## కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు రాజ్ గౌడ్
## అద్దంకి దయాకర్ కిపుట్టినరోజు శుభాకాంక్షలు
## తెలిపిన రాజు గౌడ్

నెల్లికుదురు మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య): రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ హవా కొనసాగుతుందనిపెరుమాండ్లరాజుగౌడ్ అన్నారు. సో మవారం మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లి గ్రామానికి చెందినపెరుమాండ్ల రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన అద్దంకి దయా కర్ కి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తోనా మినేషన్ దాఖలు చేసినందు కుహైదరాబాద్లోని గన్ పార్క్ వద్దఅభినందనలు తెలుపుతూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనం తరం శరవాణి లోఆయన మాట్లాడుతూపార్టీ కోసం శ్రమించే వ్యక్తులను అధిష్టానం తప్ప కుండా గుర్తిస్తుందని,దానికి నిదర్శనమే ఎమ్మెల్సీ టికెట్ కేటా యించడం అని అన్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థులు తప్ప కుండా విజయం సాధి స్తారని, స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ హవకొనసాగుతుందని అన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం

## 100 శాతం శాంతి భద్రతలను కాపాడుతాం
## వరంగల్ పోలీస్ కమిషనరేట్
## నూతన పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి ,మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య: నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ 24/7 ప్రజలకు అందుబాటు లో ఉంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్గా సన్ప్రీత్ సింగ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్కు డిసిపిలు,అదనపు డిసిపిలు పుష్పాగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం నూతన పోలీస్ కమిషనర్గా పూర్వ సిపి అంబర్ కిషోర్ ఝా నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అంబర్ కిషోర్ ఝా నూతన పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నూతస పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వంద శాతం శాంతి భద్రతలను కాపాడుతామని, ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగే విధంగా ఇరువై నాలుగు గంటలు ప్రజల కోసం పనిచేస్తామని తెలిపారు. ప్రధానంగా నేరాల నియంత్రణతో పాటు, ట్రాఫిక్ క్రమబద్దీకరణకై కృషి చేస్తామని, ప్రస్తుతం పోలీసులు ఎదుర్కోంటున్న సవాళ్ళు అయిన సైబర్ క్రైం, మత్తు పదార్థాల కట్టడితో పాటు మత్తు పదార్థాల వినిగయోగించేవారు, విక్రయించేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.ముఖ్యంగా మహిళల భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, రాబోవు రోజుల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా బాధ్యతలు



చేపట్టిన వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ప్రీత్ సింగ్ను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ లు షేక్ సలీమా, రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ఏ. ఎస్పీ చైతన్య, అదనపు డీసీపీ లు రవి, సురేష్ కుమార్ తో పాటు వరంగల్ పోలీస్ కమిషనరేట్ చెందిన ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు ఇతర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓసి త్రీ వల్ల సర్వం కోల్పోయాం

మా గ్రామాన్ని తరలించి న్యాయం చేయండి

ఒకపక్క కాలుష్యం మరోపక్క

బ్లాస్టింగ్ మోతలతో ఇబ్బందులు పడుతున్నాం

రోడ్డుపై టెంటు వేసి ఆందోళనకు దిగిన పరుశురాంపల్లి గ్రామస్తులు

గ్రామస్తులకు నచ్చజెప్పిన సింగరేణి జిఎం పోలీసు అధికారులు

నెల రోజుల వ్యవధి ఇవ్వాలని గ్రామస్తులకు అధికారుల విజ్ఞప్తి

అధికారుల హామీతో ఆందోళన విరమించిన గ్రామస్తులు







గణపురం రూరల్ మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: ఓసి త్రీ గని వల్ల సర్వం కోల్పోయామని కాలుష్యం కోరల్లో బ్లాస్టింగ్ మోతల మధ్య తమ జీవితాలు తెల్లారుతున్నాయని పరశురాం పల్లి గ్రామస్థులు సోమవారం ఓసి త్రీ ప్రధాన రహదారిపై టెంట్ వేసి ఆందోళన చేపట్టారు. భూ సేకరణ ఓసి త్రీ గని ప్రారంభ సమయంలో అధికారులుఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరలేదని ఓసి త్రీ ప్రారంభం నుండి తమకు సమస్యలు మొదలయ్యాయని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గనికి దూరంగా ఉన్న మాధవరావు పల్లి గ్రామాన్ని ముందుగానే తరలించారని కానీ సమీపంలోనే ఉన్న పరుశురాంపల్లి గ్రామ తరలింపుకు అధికారులు చొరవ చూపడం లేదన్నారు. ఇప్పటికే తమ భూములు సింగరేణి సంస్థకు అప్పగించి కూలీలుగా మారాల్సిన పరిస్థితి వచ్చిందని. తమ పిల్లల భవిష్యత్తు బాగుంటుందని అనుకున్నామని కానీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయిందన్నారు. గని నుండి వచ్చే పొగ దుమ్ము ధూళితో గ్రామంలో చిన్నపిల్లలకు శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని తమ గోడు వెళ్లబోసుకున్నారు. సింగరేణి అధికారులు తమ సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే తాము రోడ్డె క్కాల్సిన పరిస్థితి వచ్చిందని ఈ సందర్భంగా గ్రామస్థులు అన్నారు. తమను కాలుష్య కోరల నుండి కాపాడి తమ గ్రామాన్ని మాధవరావుపల్లి కాలనీ ఏర్పాటు చేసిన విధంగానే తమకు కూడా ఇండ్ల స్థలాలు కేటాయించి కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థుల ఆందోళనతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి గనిలోకి విధులకు వెళ్లే ఉద్యోగులు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది బ్లాస్టింగ్ కోసం తరలించే జెలిటిన్ స్టిక్స్ వాహనాలు కూడా అక్కడే నిలిచిపోయాయి. గ్రామస్థుల ఆందోళన విషయం తెలుసుకున్న సింగరేణి జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ,ఎస్ ఓ టు జి ఎం కవీంద్ర , చిట్యాల సిఐ మల్లేష్ , గణపురం ఎస్ఐ రేఖ అశోక్ లు అక్కడికి చేరుకొని ఆందోళన చేపట్టిన గ్రామస్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. నెల రోజుల సమయం ఇవ్వాలని గ్రామస్థులు చెప్పిన సమస్యలపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.





## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన నూతన పోలీస్ కమిషనర్



రఘునాథపల్లి మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య:-రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ను వరంగల్ నూతన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, గ్రామాల వివరాలను మరియు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో మొక్కల పెంపకం గార్డెన్ తీరును చూసి అధికారులను అభినందించారు. వారి వెంట జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి భీమ్ శర్మ, సీఐ శ్రీనివాస్ రెడ్డి లు ఉన్నారు

# హిందూ వీరుడు శంబాజీ

### ఛావా చిత్రం దేశ హిందూ ఔన్నత్యాన్ని చాటి చెప్పింది

### ఓ బిసి జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి



పరకాల ,మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య: హిందూ సామ్రాజ్యా ఔన్నత్యాన్ని చాటిచెప్పిన శంబాజీ జీవిత చరిత్ర ఆధారంగా నిర్మితమైన చావా సినిమాను హిందువులందరూ చూడాలని ఓబీసీ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణంలోని స్థానిక కాకతీయ థియేటర్లో చావా₹ సినిమాను బిజెపి నాయకులు వీక్షించారు. ఈ కార్యక్రమానికి బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావుతో పాటు బిజెపి నాయకులు వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా ఛావా సినిమాను దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించారు. ఛావా సినిమా ద్వారా శంభాజీ జీవిత కథను ప్రేక్షకుల హృదయాలకు అత్తుకునేలా చూపించారని, మరాఠా సామ్రాజ్యాన్ని పాలించిన రెండో పాలకుడి పాత్రలో విక్కీ కౌశల్ అద్భుతంగా నటించగా,ఆయన భార్య ఏసుబాయి పాత్రలో రష్మిక మందన్నా ఆకట్టుకుంటున్నారని తెలిపారు. పాఠ్యపుస్తకాల్లో అక్బర్ గురించి, ఔరంగజేబు గురించి చదువుకున్నాం కానీ శంభాజీ మహారాజ్ గురించి ఎక్కడా చెప్పలేద న్నారు. ఛావా సినిమా చూశాక ఇంత గొప్ప చక్రవర్తి గురించి పిల్లలకు ఎందుకు నేర్పించడంలేదని అనిపించిందని అన్నారు. ఈ చిత్రంలో ధైర్యం, నిస్వార్థం, తన పనిపై అంకితభావంతో ఎన్నో విషయాలు కలిసిన గొప్ప కథ అని కొనియాడారు. కానీ అక్బర్ గొప్ప నాయకుడు అని, న్యాయంగా పాలించిన చక్రవర్తి అని నేర్పించారని అన్నారు. మన హిందూ సామ్రాజ స్థాపనకు కృషి చేసిన గొప్ప మహనీయుల సినిమా తీసిన సినిమా యజమాన్యానికి వీక్షించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజెపి నాయకులు, మాజీ కౌన్సిలర్ ఆర్పీ జయంత్ లాల్ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, భూత అధ్య క్షులు, మహిళా నాయకురాల్లు, బిజెపి కార్యకర్తలు, స్వర్ణకార మిత్రులు రావుల కొల ను ప్రసాద్, కందుకూరు శ్రీధర్, అమర్నాథ్, సూర్య ప్రకాష్, సిద్ధూ, సదానందం, ఓం శంకర్, రమేష్, వెంకన్న, బాబా, నరేష్, చందు, పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి మార్చి10 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగినప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి.సం.ధ్యారాణి, వరంగల్ ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి లు పాల్గొని ప్రజలసమస్యల పైన వచ్చినఫిర్యాదులనుస్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రజావాణి లో మొత్తందరఖాస్తులు (103)రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యల పై 53 దరఖాస్తులు రాగా, డిఆర్డిఓ 3,విద్య శాఖ 6,వ్యవసాయ శాఖ 5 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైనదరఖాస్తులు వచ్చాయని అన్నారు.భూ సమస్యల ను వరంగల్ తాహసిల్దార్ కు ఎండార్స్ చేస్తూబాధితులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణి అనంతరము జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నిన్న జిల్లా కలెక్టర్ల తో సమీక్షించిన తీరును జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్ డబ్ల్యు ఎస్,ఇరిగేషన్,అగ్రికల్చర్,మిషన్ భగీరథ,ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు ప్రత్యేకంగా ఎండాకాలంలో త్రాగునీటి సమస్య కరెంట్ సమస్యలు





రాకుండా ఆయా శాఖల సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు ఫేస్ 1 గ్రామాలలో మంజూరు అయిన వాటికి మార్కౌట్ ఇచ్చుటకు మరియు మిగిలిన గ్రామాల నుండి వచ్చిన దరఖాస్తులను ఔ1, ఔ2 ఔ3 కేటగిరిలో ఎంపిక చేసిన ఇండ్ల దరఖాస్తులను పరిశీలించుటకు తగు చర్యలు తీసుకోవలసిందిగా పి. డి హౌసింగ్ గణపతిని ఆదేశించారు.ఆయా ప్రాంతాలలో నీటి సమస్య లేకుండా చూడవలసిందిగా గ్రౌండ్ వాటర్ మరియు ఇరిగేషన్ అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రబీ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మండలాల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు వచ్చినప్పుడు దాన్యం స్టోరేజ్ కి తారపల్లిలో అందుబాటులో ఉండేలా చూసుకోవాల్సిందే వారు పేర్కొన్నారు.వారి ధాన్యాన్ని రోడ్లపైన ఆరబెట్టడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున రైతులు గమనించి వాటికోసం నిర్దేశించిన స్థలాలలో మాత్రమే దాన్ని ఆరబోయాల్సిందిగా సూచించారు.డాడీ క్లీనర్స్, హార్వెస్టర్స్, మీటింగ్ ఏర్పాటు చేసి వరి కోత వచ్చే సమయానికి మాత్రమే వరి కోతను కోయాలని రైతులకు అవగాహన కల్పించాల్సిందిగా ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డి సి ఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్,కలెక్టరేట్ ఏవో విశ్వప్రసాద్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 10 ,మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ౡ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం 73ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి





చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించి, పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ ఆర్డీవో గోపీరాం, డిడబ్ల్యుఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు

ధర్మసాగర్ మార్చి 10 (మేజర్ న్యూస్); బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభ స్థలాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సోమవారం పరిశీలించారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల గ్రామ సమీపంలోని మైదానాన్ని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు పరిశీలించారు. మాజీ మంత్రికి స్టేషన్ఘన్పూర్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య కరుణాపూర్ వద్ద ఘనంగా స్వాగత పలికారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికై వరంగల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ మంత్రి వెంట మాజీ ఎమ్మెల్యేలు ధర్మారెడ్డి తాడికొండ రాజయ్య గండ్ర వెంకటరమణ రెడ్డి ఎమ్మెల్యే శంకర్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్



హనుమకొండ, మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ( ఈవీఎంలు) భద్రపరచగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య సోమవారం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే త్రైమాసిక సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన భద్రత, సీసీ కెమెరాలు, రికార్డుల నిర్వహణ, తదితర రికార్డులను , స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవి శ్రీనివాస్ రావు , శ్యాంసుందర్, సయ్యద్ ఫైజల్లా, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



రాయపర్తి, మార్చి 10(మేజర్ న్యూస్ సూర్య): నిరుపేదలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉం టుందనీ బిఆర్ఎస్ జిల్లా నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అం బేద్కర్ కాలనీకి చెందిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఐత జంపి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయ పడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టుండగా వారిని పరామర్శించి, 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సాయం చేయడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,లేతకుల రంగా రెడ్డి,ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము యాదవ్,ఐత కుమార్, ఐత రవి, పిరని రాజు, గారే నరేష్,ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్, చెడుపాక కుమార్, సంధి దేవేందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, కొమ్ము రాజు, ఎల్లస్వామి, కోల సంపత్, ఎండీ యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మంగపేట, మార్చి 10, సూర్య(మేజర్ న్యూస్):మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన గద్దం సంతోష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆ గ్రామ యువత దాతల సహకారంతో 22,000 రూపాయలను సోమవారం మృతుని కూతురు అవని పేరుపై పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో గ్రామ యువత మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, మండల రమేష్, పిట్టల బాలక్రిష్ణ, ఈసంపెల్లి సురేందర్ బుర్గుల శంకర్, నక్క యాకయ్య, నాగుల సతీష్, పిట్టల సతీష్, బొడ్డు వీరన్న, పన్నాల నాగరాజు, నాగెల్లి పరశురామ్, పల్లె విక్రమ్, పొన్నెబోయిన నగేష్, ఈసంపెల్లి సురేందర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రేవూరికి క్షీరాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

గీసుగొండ మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య)తెలంగాణ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం రూ.11వేల కోట్లతో రాష్ట్రవ్యాప్తంగా 55 స్కూల్స్ ను ఏర్పాటు చేయడం కోసం జీవో జారీచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కి మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో 200 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లు మంజూరు కావడం సంతోషకరమన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ,ఉచిత విద్య అందిస్తామని ప్రజలకు మొండి చేయి చూపిందని ఆరోపించారు.

## అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తికి జైలు శిక్ష

రఘునాథపల్లి మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య:-మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై 2023 సంవత్సరంలో అత్యాచారయత్నానికి ప్రయత్నించిన డేగల (గజ్జల )బుచ్చయ్య తండ్రి మల్లయ్య వయసు 62 పై అప్పటి ఎస్ ఐ ఎన్ వీరేందర్ పలు సెక్షన్ల క్రింద పోక్సో మరియు అటెంప్ట్ రేప్ కేసు నమోదు చేశారు. తదనంతరం వచ్చిన ఎస్సై రఘుపతి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేయగా ప్రస్తుత ఎస్సై డి నరేష్ మరియు కోర్టు హెడ్ కానిస్టేబుల్ మోయిజుద్దీన్ లు సకాలంలో సాక్షులను కోర్టులో ప్రవేశపె ట్టారు. పోక్సో కోర్టు జడ్జి డి రవీంద్ర శర్మ సాక్షాదారాలను పరిశీలించి నిందితునికి ఆరు నెలల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానా విధించారు.

## గృహప్రవేశ వేడుకకి హాజరైన బడే నాగజ్యోతి

మంగపేట, మార్చి 10, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేటలో బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎడ్లపల్లి నర్సింహారావు గృహప్రవేశ వేడుక సోమవారం నిర్వహించగా బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, జిల్లా సీనియర్ నాయకులు , తాటి కృష్ణ, తుమ్మ మల్లారెడ్డి ,ఎట్టి జగదీష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగారమేష్ , మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు, జిల్లా నాయకులు కర్రి శ్యాంబాబు, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, నర్సింహసాగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాలలో సమానంగా ఉండేలా చైతన్యం కావాలి

జఫర్ గడ్, మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: మహిళలు అన్ని రంగాలలో పురుషులతో పాటు సమానంగా ఉండేలా చైతన్యం కావాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హిమ్మత్ నగర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ అన్నారు... మండలం లోని హిమ్మత్ నగర్ ఉన్నత పాఠశాలలో సోమవారం మహిళా దినోత్సవం, సావిత్రీ బాయి పూలే వర్ధంతిని పురస్కరించుకుని పాఠశాల మహిళా టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని. సర్వీస్ పర్సన్ ను మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కుక్,హెల్పర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించిన పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ మానవజాతి ప్రగతికి పురోగమనానికి మహిళా సాధికారత... స్వావలంబన మాత్రమే దారి చూపుతుందని అన్నారు. పురుషుల కంటే మిన్నగా అన్ని రకాల వృత్తుల్లో ఉద్యోగాల్లో మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని. చైతన్య వంతమైన మహిళలు ఉంటే ఇల్లు..కుటుంబం... సమాజంలో నాణ్యమైన మార్పు సాధ్యమని జయప్రకాశ్ అన్నారు.. మార్చి 8 మహిళా దినోత్సవం మరియు ఈరోజు మార్చి 10న భారత దేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రీ బాయి పూలే వర్ధంతి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినులు పసునూరి కవిత, కడారి వసంత... మోదుగ వనజాత.. పొరిక మంజుల... దీకొండ మాధవి, ఆఫీస్ సబార్డినేట్ మామునూరి ప్రశాంత, సీఆర్పీ రమాదేవి... సర్వీస్ పర్సన్ రాయపురం లక్ష్మీ, మధ్యాహ్న భోజనం పథకం ఏజెన్సీ కుక్ ఎల్లమ్మ, హెల్పర్ స్వప్న లను పాఠశాల హెచ్ఎం మంగు జయప్రకాశ్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాదె వెంకట స్వామి, వెంగల జితేందర్, పీడీ భూక్యా వంశీకృష్ణ,విద్యార్థులు పాల్గొన్నారు.



# త్వరితగతిన వరద కాలువను పూర్తి చేయాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



జఫర్ గడ్, మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: ఉప్పుగల్లు రిజర్వాయర్ నుండి పాలకుర్తి రిజర్వాయర్ వరకు వెళ్లే వరద కాలువను త్వరితగతిన పూర్తిచేసి రైతుల పంట పొలాలకు నిరంబించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామ శివారులోని వరద కాలువను, టీబీ తండ గ్రామంలోని రైతు దస్రు ఎండిన పంట పొలాలను, బోరుబావులను, మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో ఎండిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16న జరిగే బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి , జఫర్గడ్ మండలంలో వరద కాలాలను ఎప్పుడు పూర్తి చేసి, రైతు పంట పొలాలకు నీరు అందిస్తారా సమాధానం చెప్పాలన్నారు. రైతులకు పక్కనే కాలువలు ఉండి కూడా, బోరుబావులలో నీరు లేక రైతు పంట పొలాలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరద కాలు పూర్తి అయి ఉంటే, జఫర్గడ్ మండలంలో కరువు కాటకాలు, పంటలు ఎండిపోవడం ఉండేది కాదని అన్నారు. వరద కాలువ పూర్తి చేయడం వలన , సుమారు వందల ఎకరాలలో పంట పొలాలు ఎండిపోకుండా ఉండేవి అన్నారు. ఏళ్లు గడుస్తున్న , ఉప్పుగల్లు నుండి



పాలకుర్తి రిజర్వాయర్ కు పోయే కాలువ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వరద కాలువ పనులు పూర్తిచేసి రైతు పంట పొలాలకు నిరం అందించాలన్నారు. టీబీ తండాలోని రైతు దస్రు పంట పొలాన్ని పరిశీలించగా, బోరుబావిలో నీరందక ఎకరా వరకు పూర్తిగా వరి పంట ఎండిపోవడం జరిగిందన్నారు.కాలువ పక్కనే ఉన్న, కాల్వ పనులు పూర్తికాక, నీరు లేకపోవడంతో బోరుబావులలో నీరు అడగండి అన్నారు. నీళ్ల కోసం ఐదు బోర్లు వేసిన చుక్క నీరు అందలేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఎదుట రైతు ఆవేదన చేశాడు. రెండు లక్షల ఖర్చుతో ఐదు బోర్లు వేసి నష్టపోయినట్లు. అలాగే పంట పొలానికి ఎరకరా వరకు పెట్టుబడి జరిగిందన్నారు. రైతు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. ప్రభుత్వం వెంటనే పంట పొలాలను పరిశీలించి ఎండిన ప్రతి పంట పొలానికి ఎకరం చొప్పున 50,000 నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతులను సమీకరించి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి , కనకారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, రాపర్తి సోమయ్య, సింగపురం రమేష్, బొట్ల శేఖర్, అహల్య,సిపిఎం మండల కార్యదర్శి గుండె బోయిన రాజు, మండల కమిటీ సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నల్ల తీగల శ్రీను, యాతం సమ్మయ్య, సిపిఎం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే



రాయపర్తి మార్చి 10(మేజర్ న్యూస్ సూర్య): అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ లో బాబు జగ్జీవన్ రామ్, మహాత్మ జ్యోతిరావు పూలే నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను ఘనంగా సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసి స్త్రీ హక్కుల కొరకు సావిత్రి బాయి పూలే పోరాటం చేశారని అన్నారు.అగ్రవర్ణాలచే ఎన్నో అవమానాలు ఎదుర్కొన్న ఈ దేశపు మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, ప్రతి ఒక స్త్రీ నేడు చదువుకుంటుందంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే త్యాగం వల్లనే అని అన్నారు.ఇలాంటి యోధురాలు గురించి పాఠ్య పుస్తకాలలో ఎక్కడ కూడా లిఖించకుండా అగ్రవర్ణాలు జాగ్రత్త పడ్డారనీ అన్నారు.ఈ కార్యక్రమంలో ఐత మల్లేష్,గారే శ్రీనివాస్, మద్దెల వెంకటేశ్వర్లు, యాకన్న, కంటం వీరస్వామి, ఐత లక్ష్మణ్,సంపత్, చల్ల నరేష్, ఇల్లందుల చందు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు రైతులు సహాయకారులుగా ఉండాలి

## పొలం బాట'లో ఎస్ఈ మాల్సూర్ నాయక్




రేగొండ,మార్చ్10,మేజర్ న్యూస్(సూర్య) : విద్యుత్ అధికారులు రైతులు ఒకరికొకరు సహాయకారులుగా ఉండాలని ఎస్ఈ మల్సూర్ నాయక్ అన్నారు.మండలంలోని రామన్నగూడెం తండాలో సోమవారం నిర్వహించిన పొలం బాట కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మాల్సూర్ నాయక్ మాట్లాడుతూ.. రైతులు విద్యుత్ పరంగా ఉన్న తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని,వదులుగా ఉండే వైరింగ్,మధ్య స్తంభాల వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నందున పొలం బాట కార్యక్రమంలో భాగంగా ఆ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.అదేవిధంగా ఈ సమస్యలను పరిష్కరించడం కోసం ప్రత్యేకంగా స్తంభాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలని,వాటి ద్వారా విద్యుత్ అధిక సరఫరాను నియంత్రించి మోటార్ సామర్థ్యాన్ని పెంచే విధంగా కెపాసిటర్లు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో ఏడీఈ నాగరాజు, ఏఈ రాజు, ఏఎల్ఎం రాహుల్, విజయ్ కుమార్, అన్మ్యాన్ రంజిత్ మహేందర్, రైతులు దేవేందర్, శ్యామారావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు .

## ఐనవోలును టిబి రహిత గ్రామ పంచాయతీగా మార్చేందుకు కృషి చేద్దాం



ఐనవోలు మార్చి (10) సూర్యా న్యూస్:అందరి సహకారంతో ఐనవొలు ను టిబి రహిత గ్రామ పంచాయతీగా మార్చేందుకు క్రృషి చేద్దాం. జిల్లా క్షయ నివారణ అధికారి డా. హిమబిందు అందరి సహకారంతో ఐనవొలు ను టిబి రహిత గ్రామ పంచాయతీగా మార్చేందుకు క్రృషి చేద్దామని డా.హిమబిందు తెలిపారు.ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరం రావడం బరువు తగ్గిపోవడం ఆకలి తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వారు వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు వ్యాధి నిర్ధారణ అయినట్లయితే టీబి మందులు ఆశా వర్కర్ల ద్వారా ఇప్పించడం జరుగుతుంది. టీబీ వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, సరిత,సుష్మ, సూపర్వైజర్ లు, విజయలక్ష్మి ,రమదేవి,శ్రీనివాస్, మమత, శ్రీధర్, కృష్ణమూర్తి, ఫాస్సిదిన్,టిబి సూపర్ వైజర్ సతీష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండలంలో ఆడే జాజిరి

## ఆటలు..!పాటలు..!ఆడుతూ పల్లెల్లో పిల్లల సందడి



వెంకటాపురం నూగూరు మార్చ్ 10 సూర్య మేజర్ న్యూస్ : ఆడేల్ తోడేలు జింకపిల్ల..! జీడి మొగ్గ కాయ కొట్యా..!అంటూ తెలంగాణలో ప్రత్యేకంగా ఆడే జాజిరి ఆటలు..!పాటలు..!ఆడుతూ, పల్లెల్లో పిల్లల సందడి చేస్తున్నారు.హోలికి తొమ్మిది రోజుల ముందు నుండి ప్రారంభమయ్యే జాజిరి ఆటల్లో భాగంగా వెంకటాపురం మండలంలోని పిల్లలంతా కోలాటాలు చప్పుళ్లతో ఇంటింటికి తిరిగి సందండి చేస్తూ...సరదాగా జాజిరి కాముడు ఆడుతూ ధాన్యాన్ని పోగు చేస్తున్నారు.గతంలో ఈ ఆటలు పల్లెల్లో పట్టణాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఒక్కటై అడగా, నేడు ఉరుకుల పరుగుల కాలంలో ఈ ఆటలు ఆడే పిల్లల సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. కాముడు రోజు తో ఈ జాజిరి ఆటలు సమాప్తం అవుతాయి.పిల్లలు సమాజంతో మమేకమై సాంఘిక అభివృద్ధి సాధించటంలో జాజిరి ఆటలు సహాయపడుతాయి.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



శాయంపేట,మార్చి10, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తుడైన కావటి రమేష్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు, సోమవారం ముదిరాజ్ కులస్తులు మృతుడి ఇంటి వద్దకు వెళ్లి గెల్లే పెద్దమనిషి బోయిని కుమార్ స్వామి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు 8000 రూపాయల ఆర్థిక సహాయం అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సారంగపాణి,ప్రసాద్ ,సాంబయ్య, సదయ్య, వెంకటేష్, కిషోర్, సతీష్, కిరణ్, రాజ్ కుమార్, రఘు, తిరుపతి, రాజు తదితరులు ఉన్నారు.

# 16వ సభను విజయవంతం చేయండి

### గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు

రఘునాథపల్లి మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య:-ఈనెల 16న 800 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన అనంతరం శివునిపల్లిలో జరిగే బహిరంగ సభ కు రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని రామరాయిని బంగ్లా, మేకల గట్టు, దాసన్నగూడెం, రఘునాథపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి కోళ్ల రవి గౌడ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. వీరితోపాటు జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గానికి అతి తక్కువ కాలంలో 800 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీసుకురావడం జరిగిందని మరియు రానున్న రోజుల్లో ప్రతి మండలానికి ఒక ప్రణాళిక ఏర్పాటు చేసి మరిన్ని నిధులు తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను తెలియజేస్తూ బహిరంగ సభ ఉంటుంది కావున మండలం నుండి 15వేల మందిని తరలించే దిశగా ప్రణాళిక రూపొందిస్తున్నామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, జిల్లా నాయకులు మేకల నరేందర్, నామాల బుచ్చయ్య, బొల్లం అజయ్ (మణికంఠ) లోనే శ్రవణ్, మంద రమేష్, కావటి భాస్కర్ యాదవ్, బోనాసి క్రాంతి కుమార్, నీలం యువరాజ్, గాదె మహేందర్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, కడారి నగేష్, కడార్



రవి, బిర్రుమదు తదితరులు పాల్గొన్నారు.

**కుసుం బాయి తండా గ్రామ కమిటీ ఎన్నిక**

కుసుంబాయి తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షునిగా భూక్య రవి, ఉపాధ్యక్షునిగా గుగులోతు మల్లేష్, ప్రధాన కార్యదర్శి మూడు మోతి, కార్యదర్శి భూక్య లక్ష్మణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షుడు కొల్ల రవి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి మరియు జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే

## ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

### బొడ్డు దయాకర్ మాదిగ

### ఎమ్మార్పీఎస్ జాతీయ

### పొలిట్ బ్యూరో నాయకులు



రఘునాథపల్లి మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: నిండు అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో నాయకుడు బొడ్డు దయాకర్ అన్నారు.మండల కేంద్రంలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సురేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేసారు.దీక్ష ను పూలమాలలు వేసి ప్రారంభించి అనంతరం మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీఖు నాడు నిండు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపడతామని అదేవిధంగా గతంలో జారీ చేసిన ఉద్యోగాలకు ఆర్డినెన్స్ జారీ చేసి ఆ ఉద్యోగాల్లో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యే విధంగా చూస్తానని మాట ఇవ్వడం జరిగింది కానీ ఇచ్చిన మాటను తుంగలో తొక్కుతూ టీచర్ పోస్టులు భర్తీ చేసారని అదేవిధంగ గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ త్రీ తో పాటు ఇంకా వేరే ఉద్యోగాలు భర్తీ చేయడానికి ఆగమేఘాల మీద ప్రయత్నాలు చేస్తోందని రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు ఇచ్చిన మాట నిలుపుకోవడంలో ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి విఫలం అయిన మాట మాదిగ జాతి యావత్తు గమనిస్తుందని ఇప్పటికైనా వర్గీకరణ జరిగిన తర్వాతనే ఆ ఉద్యోగాలు భర్తీ చేయాలని లేని పక్షంలో మా నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎటువంటి విధ్వంసాలు జరిగిన రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు కోయ్యడ మల్లేష్ మాదిగ, జేరిపోతుల సుధాకర్ మాదిగ, తాల్లపల్లి కుమార్ తిప్పారపు రవీందర్, జేరిపోతుల మహేందర్, తోకల విజయ, ఇల్లందుల పరశురాములు, పార్నంది వెంకటస్వామి, బిర్రు మధు, మచ్చ అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నడికుడ మండల పరిషత్ ఇన్చార్జి ఎంపీడీవోగా విమల



నడి కూడ మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల పరిషత్ ఇన్చార్జి ఎంపీడీవో చేతన్ కుమార్ రెడ్డి అవినీతి ఆరోపణపై బదిలీ వేటుపడగా సోమవారం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు నడి కూడ ఇన్చార్జి ఎంపిడిఓ గా గజ్జల విమల బాధ్యతలు చేపట్టడం జరిగింది. ఎంపీడీవో విమల గతంలో వేలేరు ఎంపీ ఓ గా దామెర మండల ఇన్చార్జి ఎంపిడిఓ గా విధులు నిర్వహించి పరకాల ఎంపీగా బాధ్యతలు చేపట్టి మరియు నడి కూడ ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టడం జరిగింది. అందరి అధికారులతో కలిసిమెలిసి సమన్వయంతో పని చేస్తూ మండల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయం

### బిజెపి మండల అధ్యక్షులు రావుల జానకిరావు



మంగపేట, మార్చి 10, సూర్య(మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దయనీయంగా ఉందని బీజేపీ మండల అధ్యక్షులు రావుల జానకి రావు సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం చేయాలంటే హడలి పోయే పరిస్థితి తెలంగాణలో ఏర్పడిందని, పంచాయతీ రాజ్ చట్టం 2018లో గ్రామపంచాయతీ కార్యదర్శిని బానిస కంటే హీనంగా మార్చివేసిందని పేర్కొన్నారు. 50 కి పైగా విధులు చట్టంలో కార్యదర్శికి కేటాయించపడ్డాయని అన్నారు. మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పంచాయతీ అధికారులు, గ్రామపంచాయతీలో ప్రతి ఆర్థికపరమైన పనుల నిర్వహణలో గ్రామ కార్యదర్శులపై ఒత్తిడి చేసి, పనులు చేయకపోతే సస్పెన్షన షోకాస్ అని బెదిరింపులకు గురి చేస్తూ పనులు చేయిస్తున్నారని మండిపడ్డారు. గ్రామ కార్యదర్శి కి నెల జీతం లో సగానికి పైగా వేతనాన్ని గ్రామపంచాయతీ నిర్వహణ ఖర్చులు చేస్తూ అత్యంత దయనీయస్థితికి దిగజారి పోయారని అన్నారు. రాష్ట్రంలో కొత్త పంచాయితీ రాజ్ చట్టం తెచ్చి పంచాయతీలకు మోయలేని భారమైన విధులు కేటాయించి పని ఒత్తిడి వల్ల ఇప్పటివరకు 42 మంది కార్యదర్శులు మరణించారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పంచాయతీరాజ్ చట్టం సవరించి కార్యదర్శి పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం చేయాలి



స్టేషన్ ఘనపూర్, మార్చి10,మేజర్ న్యూస్(సూర్య): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ చట్టం చేశాకే ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్ తెలంగాణలో పరీక్ష ఫలితాలను విడుదల చేయాలని అప్పటివరకు వివిధ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు తదితర ఉద్యోగాల పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు చేపట్టారు.

స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బాబు జగ్జీవనన్ రామ్ విగ్రహం వద్ద సోమవారం చేపట్టిన ఈ దీక్షలు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కలకోల రజినీకాంత్, జీడి రమేష్ లు దీక్షలను చేపట్టిన వారికి పూల మాలలు వేసి ప్రారంభించారు. ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు చాడ ఏలియ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు గాదే శ్రీధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి గాదె నరేష్, ఉపాధ్యక్షుడు మేడయాక స్వామి, గుర్రం శ్రీనివాస్ తదితరులు చేస్తున్న దీక్షకు బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షులు జలగం ప్రవీణ్, మాల దాసరి రాష్ట్ర ఉపాధ్యక్షులు రేండ్ల సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు కనకం గణేష్, గుండె మల్లేశం, మారపాక ప్రశాంత్, గుర్రం చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చేపూరి రాజశేఖర్ ,ఎడ్ల రవీందర్ సంఘీభావం తెలియజేశారు.



# పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళన చెందవద్దు

### జిల్లా డి సి ఇ బి కార్యదర్శి గారే కృష్ణమూర్తి

రాయపర్తి, మార్చి 10(మేజర్ న్యూస్ సూర్య):పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు చెందవద్దని జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రానికి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,మహాత్మ ప్రైవేట్ పాఠశాలలలో జరుగుతున్న పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు భయం వీడి పరీక్షలు రాస్తే అద్భుతమైన ఫలితాలు రాబడుతారని అన్నారు.విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి జిల్లాను మొదటి స్థానంలో నిలిపే విధంగా ఉపాధ్యాయులు అందరూ చొరవ చూపాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరిత,శ్రమహాత్మ పాఠశాల ప్రిన్సిపాల్,సిఆర్పి రమేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలి

### జిల్లా నాయకుడు దారకొండ శంకర్

గణపురం రూరల్ మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ప్రజా ఫ్రంట్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా నాయకులు దారకొండ శంకర్ విజ్ఞప్తి సోమవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరించారు అనంతరం తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకుడు దారకొండ శంకర్ మాట్లాడుతూ. ఈనెల 16 ఆదివారం ఉదయం 11 గంటలకు భూపాలపల్లిలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం బాతల రాజన్న భవన్ లో మహాసభలు జరుగుతాయని మహనీయుల ఆశయ సాధనకై ప్రజల పక్షాన పోరాడుతామని ఎన్నో పోరాటాల తో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చలేదని రాష్ట్రంలో ఎన్నో జెండాలు మారినా ఎవరు అధికారంలోకి వచ్చినా తమ స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని బడ బూర్జువాదారులకు తాకట్టు పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు రౌతు లక్ష్మి, బొమ్మిడి శంకరి, గంజి భద్రమ్మ,



భామల్లపల్లి రమేష్, ఒంటెడు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా మహాసభను జయప్రదం చేయండి



మల్హార్, మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య : ఈ నెల 16న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే తెలంగాణ ప్రజా ఫ్రంట్(టీపీఎఫ్) జిల్లా 3వ మహాసభను జయ ప్రదం చేయాలని టీపీఎఫ్ జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొయ్యూరు గ్రామంలో మహాసభలకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అధికార పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ప్రశ్నించే గొంతుకలపై కొత్త కొత్త చట్టాలు ప్రయోగిస్తూ అణచి వేతకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో పోరాటాలతో త్యాగాలతో సాధించుకొన్న తెలంగాణలో ప్రజల ఆశలు ఆకాంక్షలు లేవి, నేరవేరలేదన్నారు. మహానీయుల ఆశయ సాధనకు ప్రజల పక్షాన టీపీఎఫ్ పోరాటం సాగిస్తుందని, నూతన సమాజ నిర్మాణం కోసం నిర్వహిస్తున్న మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం మల్లన్న, ఎరుకల రాజన్న, పుల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతరలో డీజేలు నిషేధం

### డీజేలు తీసుకొస్తే సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం

### 400 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు

### ప్రభ బండ్ల వద్ద ఏది జరిగిన నిర్వాహకులదే బాధ్యత

### భక్తులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### మామునూర్ ఏసిపి - తిరుపతి

గీసుగొండ మార్చి 10 మేజర్ న్యూస్(సూర్య) ఈ నెల 14 నుండి18 వరకు వైభవంగా జరగనున్న కొమ్మాల జాతరను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, జాతరలో డిజేలు,రికార్డింగ్ డ్యాన్సులు పెడితే కేసులు నమోదు చేస్తామని మామునూరు ఏసిపి తిరుపతి హెచ్చరించారు.సోమవారం కొమ్మాల ఆలయ ప్రాంగణంలోని విష్ణుప్రియ గార్డెన్ లో పలు రాజకీయ పార్టీ నాయకులతో గీసుగొండ పోలీసుల ఆద్వర్యంలో సమీక్షా సంవేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మామునూరు ఏసిపి తిరుపతి మాట్లాడుతూ జాతరలో ఎవరికి ఇబ్బంది కలిగించిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని,జాతరను ప్రశాతంగా జరుపుకోవాలని సూచించారు. 400 మంది పోలీసు సిబ్బంది ఆలయ ప్రాంగణంలో విధులు నిర్వహిస్తారని, మహిళా పోలీసులతో పాటు మఫ్టిలో పోలీసులు ను అందుబాటులో ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.జాతర ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని,చట్ట విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రభబండ్లు ఏర్పాటు చేసే నిర్వాహకులు భక్తులకు ఇబ్బంది కలగకుండా తీసుకెళ్లాలని,ప్రభ బండ్ల వద్ద ఏది జరిగినా



నిర్వాహకులదే బాధ్యత అన్నారు.భక్తులు ట్రాఫిక్ రూల్స్,పోలీసు సూచనలు పాటించాలని సూచించారు.కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ,సీఐ,గీసుగొండ సీఐ ఏ.మహేందర్, ఆలయ ఈవో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు బెంచీల బహుకరణ



ఇనుగుర్తి, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సోమవారం కామినేని శ్రీకాంత్-మమత తమ సొంత ఖర్చులతో విద్యార్థులు కూర్చోవడానికి బెంచీలను బహుకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న గ్రామీణ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి,వారిలో విద్యా అభివృద్ధిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్థులు,మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ






ఇనుగుర్తి, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని ఇనుగుర్తి,కోమటిపల్లి,చిన్న ముప్పారం గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోమవారం వేం చారిటబుల్ ట్రస్ట్ మరియు తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం వారి సంయుక్త సహకారంతో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడులు మరియు పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు ఏకాగ్రతతో కష్టపడి చదివి పరీక్షల్లో అత్యున్నత మార్కులను సాధించి ఇటు ఉపాధ్యాయులకు అటు తల్లిదండ్రులకు,పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా అత్యున్నత మార్కులను సాధించి ప్రభుత్వ పాఠశాల సత్తాను చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జంగా రూపా రాణి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి చిన్నాల కట్టయ్య,మార్కెట్ డైరెక్టర్ కొట్టం రాము,దేవులపల్లి వెంకన్న,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే డోర్నకల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్



నర్సింహులపేట మార్చ్ 10 సూర్య మేజర్ న్యూస్. కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలోనే డోర్నకల్ ఏకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని వ్యవస్థలలో అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం డోర్నకల్ నియోజకవర్గానికి 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ల మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ప్రజా పాలన వర్ధిల్లాలని కార్యకర్తలు నిదానాలు ఇచ్చారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాడు ఏకలవ్య గురుకుల పాఠశాల తో పాటు వివిధ సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయడంలో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైందని నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే నాడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి తరుణంలో నేడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో నడుస్తుందని వారు ప్రభుత్వాన్ని కొనియాడారు. ఇప్పటికైనా జూట మాటలు ఆపి కేటీఆర్,కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి పనితనం ఏంటో నేర్చుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ను ఆగం చేసి అగమ్య గోచరంగా మార్చిన ఘనత కేవలం కల్వకుంట్ల కుటుంబానికి చెందుతుందని వారు విమర్శించారు.. ప్రభుత్వం అప్పుల్లో ఉన్న కూడా నేడు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజల కోసమే ప్రజా సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నారని వారి పేర్కొన్నారు. త్వరలోనే మండల కేంద్రాన్ని మోడల్ గ్రామంగా మారుస్తామని కోటి రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ,సీనియర్ నాయకులు అలవాల శ్రీనివాస్, గుండాల బిక్షం, ఎర్ర రవి,పెద్ద మముల యకన్న,,దూరు యకయ్య, కొంపల్లి యకన్న, రవీందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమి రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర సతీష్,నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య, చల్ల మధుకర్ రెడ్డి,వీరన్న,ఐలయ్య,వెంకన్న, గాడిపల్లి శ్రీను, అనిల్,రమేష్, వీరన్న, అనిల్, మల్లయ్య, రాజేష్, రాజేందర్, కొత్త మధు,యూత్ కాంగ్రెస్ నాయకులు కాస యాకాన్న, ఉపేందర్ గౌడ్, నిమ్మల శ్రీనివాస్, జాతంగి లింగన్న యాదవ్,ముఖేష్, గండి వెంకన్న, ఏర్పుల ప్రశాంత్, మెరుగు నరేష్, ప్రవీణ్, రాజు, రాంరెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణం కు పోరాటం చేసిన సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే

### టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్

### సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించిన టి పి టి ఎఫ్ మండల శాఖ



నెల్లికుదురుమార్చి10 మేజర్ న్యూస్(సూర్య) అసమానతలు లేని సమాజ నిర్మాణం కొరకు పోరాటం చేసిన గొప్ప సంఘసంస్కర్త,వీరవనిత సావిత్రిబాయి పూలే అనిటి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ అన్నారు.సోమవారం మండలంలోని నర్సింహులగూడెం ఎంపియుపిఎస్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా టి పి టి ఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరంసంఘ శ్రీనివాస్ మాట్లాడుతూభారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా మహిళాలోకానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచి,కులమతాలకతీతంగా సమాజానికి విద్య విజ్ఞానం అందించిన మహనీయురాలుసావిత్రిబాయి పూలే అని అన్నారు.అసమానతలులేని సమాజ నిర్మాణం కోసంతన 66సంవత్సరంవరకుపోరాడిందని కొనియాడారు.ఆమేజీవనశైలినేటి మహిళా లోకానికిస్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి బి శ్రీనివాస్,ఉపాధ్యక్షురాలు కే పద్మావతి,హరినాథ్,సుకన్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రేవూరి చిత్రపటాలకు పాలాభిషేకం...





నడి కూడ మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు చేపట్టడానికి ప్రభుత్వం 200 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన శుభ సందర్భంగా పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి ప్రజలు జీవితకాలం రుణపడి ఉంటామని హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతగా సోమవారం నడికుడ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కుడ్ల మలహాల్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, గోల్కొండ సదానందం, మాజీ జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ఈర్ల చిన్ని, ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగరపు సాంబయ్య, ప్రధాన కార్యదర్శి దుప్పటి సదానందం, రావుల సురేష్, జిల్ల శ్రీనివాస్, బోట్ల అనిల్, దుప్పటి రాజయ్య, రవి, రమేష్, సురయ్య, శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాజే శంకరయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసిన ఎంపీటీసీ



డోర్నకల్ మార్చ్ 10: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలం ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఎంపీటీసీ నాగమణి-మధుసూదనురావు ఎగ్జామ్ కిట్లను అందజేశారు. 10వ తరగతి చదువుతున్న 65 మందికి తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు పాడ్స్, పెన్నులు, కంబాక్సులు, పెన్సిల్స్,ఎరైజర్స్, చాక్ మార్స్ మొదలైన పరీక్ష సామగ్రినిపంపిణీ చేశారు.మండల విద్యాశాఖ అధికారి అంగోత్ లక్ష్మా,ప్రధానోపాధ్యాయులు రుక్మాంగధర రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన తొలితరం మహిళ





ఇనుగుర్తి, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో సామాజిక సంస్కర్త, స్త్రీల విద్యాభివృద్ధి కోసం, హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి,భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం విద్యార్థినిలకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ జయశ్రీ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదేవిధంగా మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హర్షిత, ప్రత్యూష ఉపాధ్యాయులు,విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలి



నర్సంపేట,మార్చి 9, మేజర్ న్యూస్ (సూర్య):మనువాదం మెజారిటీ ప్రజలకు చదువును నిషేధించి వేల ఏండ్ల వెనుకబాటు తనానికి కారణమైతే, నేటి ఈ నాగరిక సమాజానికి అక్షర దివిటి అందించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రి భాయి పూలే అని ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న గుర్తుచేశారు. సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ప్రజలను అణిచి ఉంచడానికి అజ్ఞానంలో ఉంచడానికి చదువును నిషేధించిందని. ఈ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దటానికి మెజారిటీ ప్రజలకు చదువు నేర్పడానికి తుదిశ్వాస వరకు కృషిచేసిన సావిత్రిబాయి పూలే ను సమాజమంతా స్మరించుకోవాలి అన్నారు, పేదలకి సామాజిక సేవ చేయడం పేదల జీవితాల్లో మమేకం కావడం ఆమె ప్రత్యేకత అని ,నాడు సావిత్రిబాయి పూలే మహిళల చదువు పైన ప్రత్యేక దృష్టి పెట్టి%శీ%దన్నారు ఆమె ఆశయాలకు తిలోదకాలిస్తూ నేటి కేంద్ర బిజెపి సర్కార్ నూతన విద్యా విధానం పేరుతో మహిళాలకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలు చేస్తుందన్నారు.ఆ ముసుగులో మనువాదం ప్రవేశపెడుతుందన్నారు ఆర్ఎస్ఎస్ మనువాదులు పేపర్ మీద గీసిన బొమ్మ మాత్రమే సరస్వతి అయితే, ఈ దేశ ప్రజలకు చదువు నేర్పిన అమ్మ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే తుది శ్వాస విడిచే సమయములో ప్లేగు వ్యాధి సోకిన వారికి వైద్య సేవలందిస్తూ అదే వ్యాధి ఆమె కు సోకి మరణించారని చెప్పారు ఆమె స్ఫూర్తితో నేటితరం ప్రజాసేవకు అంకితం కావాలన్నారు, ఈ కార్యక్రమం లో ఐద్వా పట్టణ కోశాధికారి వజ్జంతి విజయ,రుద్రారపు లక్ష్మి పట్టణ నాయకులు ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర, బి లక్ష్మి జెట్టి విజయలక్ష్మి, తోటకూరి రజిత, పాశం శ్రీలత, ఉదయగిరి సరిత, పంబీ జ్యోతి మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు బాగా రాయాలి



మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులను అందజేసిన మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి

కేసముద్రం,మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు బాగా రాసి అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. సోమవారం కేసముద్రం మండలం లోని కల్వల మోడల్ స్కూల్,కల్వల జడ్పి హైస్కూల్ లలో 10వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వేం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం సహకారంతో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్లు,పెన్నులు బహుకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ..టెన్త్ కామన్ పరీక్ష రాసే విద్యార్థులకు ఎగ్జామ్ మెటీరియల్ అంద జేయడం అభినందనీ యమన్నారు.నిర్భయంగా పరీక్ష రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్వల గ్రామ కమిటీ అధ్యక్షులు గండి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న,గంట బాలకృష్ణ రెడ్డి,గంట కవిత, మెండు శేఖర్ రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి,కండిపటి నాగరాజు,శ్రీనివాస్,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పరిమి నవీన్, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులపై జరిగిన దాడి ఘటనలో పలువురు పై కేసు నమోదు

పెద్దవంగర, మార్చి 10, (సూర్య న్యూస్)విద్యుత్ సంస్థ టీజీ ఎన్పీడీసీఎల్ లో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్మెన్ తో పాటు ఇతర సిబ్బందిపై దాడి చేసిన సంఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే తొర్రూర్ కు చెందిన గుగులోత్ పవన్ కళ్యాణ్ తండ్రి రెడ్యా విద్యుత్ శాఖలో గత ఐదు సంవత్సరాల నుండి బొమ్మకల్ మరియు వడ్డేకొత్తపల్లి గ్రామాలకు అసిస్టెంట్ లైన్మెన్ గా విధులు నిర్వహిస్తుండగా సోమవారం రోజున రామచంద్రు తండా శివారులోని ట్రాన్స్ఫార్మర్ 55-06 కింద అక్రమంగా విద్యుత్ కనెక్షన్లతో వ్యవసాయం మోటార్లను వినియోగిస్తుండడంతో విషయం తెలుసుకుని విద్యుత్ కనెక్షన్లను తొలగించవలసిందిగా ఏఈఓ రమేష్ బాబు ఆదేశాల మేరకు అక్రమ కలెక్షన్లను తీసివేయడం కోసం పవన్ కళ్యాణ్ తో పాటు వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన కేశబోయిన అశోక్ మరియు పెద్దవంగరకు చెందిన చిలుసాని పుల్లయ్యలు కలిసి రామచంద్రు తండా శివారులోని కాల్వ వద్దకు చేరుకొని అక్రమ విద్యుత్ కలెక్షన్లను తొలగించే క్రమంలో జాటోత్ మహేందర్ తండ్రి మన్య, జాటోతు యాకన్న తండ్రి బాలాజీ, జాటోత్ యాకు తండ్రి సోమాని, జాటోత్ సురేష్ తండ్రి మంగ్త వీరిరువురు కలిసి దుర్భాషలాడుతూ కర్రలతో ఎక్కడపడితే అక్కడ కొడుతూ కాళ్లతో తన్నుతూ విపరీతంగా దాడి చేశారని బాధితులు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేసి కేసు నమోదు చేశామని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.

# వట్టి వాగులోకి ఎస్సారెస్పీ జలాలు విడుదల చేయాలి

## తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత




కేసముద్రం, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): ఎంసీపీఐ యు పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, ఉప్పరపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎల బోయిన సారయ్య ఆధ్వర్యంలో వట్టి వాగులోకి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేయాలని కోరుతూ సోమవారం మండల తహసీల్దార్ దామోదర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి రైతుల పంటలను కాపాడడానికి తక్షణమే ఎస్సారెస్పీ జలాలను వట్టి వాగులోకి విడుదల చేయాలని అన్నారు. నీరు లేక పంటలు ఎండిపోతున్నా యని,జలాలు విడుదల చేసేవరకు సంబంధిత రైతులను కలుపుకొని ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంకిరెడ్డి, వీరయ్య,కంకల దేవేందర్, నాగరబోయిన కోటయ్య, ఎండి కాసిం,జి ఉపేందర్, మండల సురేందర్,వనం సాయి తదితరులు పాల్గొన్నారు.

# నర్సక్కపల్లి లో ఘనంగా నాగుర్ల జన్మదిన వేడుకలు



నడి కూడ మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండలం నర్సక్క పల్లి గ్రామ రైతుబిడ్డ తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు నర్సక్క పల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు నాగూర్ల సంతోష్ రావు రైతు నాయకులు వరికెల కిషన్ రావు మాజీ సర్పంచులు తిప్పర్తి సాంబ రెడ్డి కానుగుల బంగారు బాబు వంగ కొమురయ్య ఉపసర్పంచ్ మాజీ నాగూర్ల ధర్మారావు నాయకులు బైరెడ్డి రాజిరెడ్డి నాగూర్ల రాజీరు భాష పోయిన కొమురయ్య వంగ ఐలయ్య వర్ణం శ్రీధర్ రెడ్డి తాళ్లపల్లి రమేష్ పాడి చందర్ రెడ్డి ఎర్రబాటి వెంకటేశ్వర్లు కోడేపాక మొగిలి సురావు కిషన్ రావు సురావు శివరావు సురావు బాపూరావు మోర్తల దేవేందర్ మోకిడి రాజన్న జింక జువ్వ పోషాల్ వరికెల రాజు కోడేపాక సారయ్య కిన్నెర ఐలయ్య భోగం బిక్షపతి తలగంప స్వామి బాసిడి బాపూరావు సురావు దివాకర్ తలగంప నరేష్ సురావు శ్రీనివాస్ అందాపురం యుగంధర్ హింగె రాజేశ్వరరావు తదితరులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



తరిగొప్పుల మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అక్క రాజు పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జొన్నగోని నర్సింహులు అన్నారు తరిగొప్పుల మండలంలోని అక్కరాజు పల్లి గ్రామంలో సోమవారం రోజున సీసీ రోడ్ల పనులను వారు ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈజీఎస్ లో 14 లక్షల రూపాయల నిధులు కేటాయించారని వీటితో గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణం చేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రత్న కాంగ్రెస్ నాయకులు పలుచని రమేష్ గోరంతర వీరన్న గాలి ఐలయ్య గొలుసుల రాజు కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపు



హసన్ పర్తి, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య). 66వ డివిజన్ హసన్ పర్తి మండల కేంద్రంలోని మీసరికొండ నరసయ్య అనారోగ్యంతో మరణించగా భార్య వెంకటలక్ష్మి, కుమారులు కుమారస్వామి, సాంబయ్య, రమేష్, యుగేందర్, కూతురులు రమ, రజిత లు సమాజహితం కోరి నేత్రదానానికి ముందుకురాగ తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ హన్మకొండ, వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది ప్రసాద్, నేత్ర సేకరణ నిపుణులు ప్రదీప్ లు నేత్ర (కార్నియా) సేకరణ చేశారు. నరసయ్య నేత్రదానంతో ఇద్దరు అందులకు చూపునిచ్చారు. నేత్ర వైద్య విద్యకు తోడ్పడిన వారైనారు. ఈ సందర్భంగా అసోసియేషన్ హన్మకొండ ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలుపుతు నేత్రదాన సర్టిఫికెట్ అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ హనుమకొండ, వరంగల్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు, కొన్ రెడ్డి మల్లారెడ్డి లు కార్యవర్గ సభ్యులు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతు ఇంకా ఎవరైనా దాతలు ముందుకు వస్తే వివరాలకు ఈ క్రింది సెల్ నెంబర్ లలో 9490133650,8790548706 సంప్రదించాలని కోరారు.

# దళితుడు ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది

### -కుల దురహంకారులకు కనువిప్పు కలగాలి

### తెలంగాణ ఎస్సి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పంతం విజయెందర్



దంతలపల్లి, మర్చి10 (సూర్య న్యూస్): 2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తుందని ఎస్సి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పంతం విజయెందర్ అయనమాట్లాడుతూ .ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని సోమవారం నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచిందని అన్నారు. 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడని పెరుమాళ్ళ ప్రణయ్ అనే మాల కులానికి చెందిన దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు. ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత కి బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు, మొన్నటికి మొన్న సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణ ను హత్యచేసారని,నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట్ల హత్యలు చేసిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. నాడు మారుతిరావుకు మద్దతుగా అంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని కోరారు ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని,ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు. జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ పోరాటంలో అమృత కు అండగా ఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు. ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాల కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.

# ఓరుగల్లు పీఠంలో 12 జిల్లాల విశ్వాసుల తిరునాళ్లు..

## అంగరంగ వైభవంగా ఫాతిమా మాత మహోత్సవాలు



కాజీపేట మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట లోని వరంగల్ పీఠకాపరి మరియు విశాఖపీఠం నూతన అగ్రపీఠకాపరి ప్రధాన అర్చకులు మహా పూజ్య డాక్టర ఉడుముల బాల కాజిపేటలోని మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓరుగల్లు పీఠం 12 జిల్లాల విశ్వాసుల మందరం కలిసి ఏసుప్రభు తల్లి అయిన ఫాతిమా మాత (తిరునాళ్లు) ఉత్సవాలను 2025 మార్చి 11, 12 ,13వ తేదీలలో ఫాతిమా బృహ దేవాలయం లో అంగరంగ వైభవంగా నిర్వహించబడును.

గత 72 సంవత్సరాలుగా ఫాతిమా మాత వరంగల్ పీఠమును మరియు విశ్వాసులను క్రీస్తు వైపు నడిపిస్తూ, దేవుని సహాయం కోరుతూ, దేవుని ప్రార్థిస్తూ, తన దీవెనలను కురిపిస్తూ ఆదరిస్తున్నది. ప్రతి సంవత్సరం లాగానే ఫాతిమామాత ఉత్సవాలను మూడు రోజుల (తిరునాళ్లుగా) పండుగగా కనుల విందుగా జరుపుతున్నాము. ఈ పండుగ 2025 మార్చి 11, 12, 13 వ తేదీలలో జరుపుతున్నాము. ఈ తిరునాళ్ల సంస్కృతిలో భాగంగా మార్చి 3 నుండి 11 వరకు నవదిన జపములు ప్రార్ధనలు జరుపుకున్నాము. ఈ తిరునాళ్ళ లో భాగంగా 11వ తేదీన వివాహితుల రజత, పూర్ణ జాబిలి వేడుకలు, దంపతుల వాగ్దానాలు నుత్నీకరణ దివ్యపూజా బలి : మహా పూజ ఉడుమల బాల చే నిర్వహించబడును. 12వ తేదీన ఉదయం నుండి సాయంకాలం వరకు స్వస్థత ప్రార్ధనలు జరుగును. సాయంత్రం నాలుగున్నర గంటలకు దివ్య పూజా బలి పూజ యేరువ జోజి రెడ్డి చే నిర్వహించబడును. ఐదున్నర గంటలకు ఫాతిమా మాత మహారాధ ప్రదక్షణ, ఆరు గంటలకు ఫాతిమా ప్రధాన తోరణం ప్రారంభోత్సవం ఆశీర్వాదం, ఏడు గంటలకు జపమాల ఉద్వాసన ఆశీర్వాదం దివ్య ప్రసాదం ప్రదక్షిణ ఆశీర్వాదాలు ఉంటాయి, ఎనిమిది గంటల 30 నిమిషాలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడును. 13వ తేదీ ఉదయం 9 గంటలకు మహోత్సవ పూజాబలి మహాపూజ ఉడుముల బాలచే నిర్వహించబడును. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్వస్థత ప్రార్ధనలు నిర్వహించబడును. సాయంత్రం 05 గంటల 30 నిమిషాలకు దివ్య పూజ పతాక ఆవిష్కరణ తో తిరునాళ్ళ ముగుస్తాయని ఉడుముల బాల అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ కాసు మర్రెడి, పాస్టర్ టి. జోసెఫ్, పాస్టర్ పి. సురేష్, పాస్టర్ ఎన్ సురేందర్, పాస్టర్ జి. నవీన్, పాస్టర్ అనిల్ కుమార్, పాస్టర్ ఆశీర్వాదం, బి దయాసాగర్, మతిస్ రెడ్డి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల పద్మావతి ఇంజనీరింగ్ కళాశాలను సందర్శించిన ఫాల్క్‌నర్ యూనివర్శిటీ అమెరికా అధికారులు



కాజీపేట ఫిబ్రవరి 10 మేజర్ న్యూస్ (సూర్య) ఫాల్క్‌నర్ యూనివర్శిటీ నుండి ప్రొఫెసర్లు మరియు అధికారులు రెండు సంస్థల మధ్య విద్యార్థుల మార్పిడి, అధ్యాపకుల మార్పిడి, విద్యార్థుల ప్రత్యక్ష ప్రవేశాలు మరియు రీసెచ్ %డ% అభివృద్ధి కార్యకలాపాల కోసం సహకారం కోసం కాజీపేటలోని తల్లా పద్మావతి కళాశాలను సందర్శించారు. తాళ్ల గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ శ్రీ తాళ్ల మల్లేశం ఫాల్క్‌నర్ యూనివర్శిటీ సిబ్బందికి క్యాంపస్‌ను సందర్శించి, తాళ్ల పద్మావతి ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఫాల్క్‌నర్ యూనివర్శిటీ అమెరికాతో అవగాహన ఒప్పందం ద్వారా పరిశోధన కార్యకలాపాలను అన్వేషించడానికి మరియు మెరుగుపరచడానికి మేము అన్ని రకాల చర్యలు మరియు పరిశోధన కార్యకలాపాలను తీసుకుంటామని కూడా ఆయన ధృవీకరించారు. ఫాల్క్‌నర్ యూనివర్శిటీ నుండి ప్రతినిధులు కాసే ఓక్లీ మరియు జస్టిన్ బాండ్ ప్రత్యేకించి ఫాల్క్‌నర్ యూనివర్శిటీ ఉన్నత విద్యావకాశాల గురించి విద్యార్థులతో సంభాషించారు మరియు సాధారణంగా అమెరికాలో మరియు దాదాపు 25 మంది విద్యార్థులు అడ్మిషన్ లెటర్‌లను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, డాక్టర్ తాళ్ల వరుణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వేలు, డాక్టర్ విజయలక్ష్మి, అఫ్జలున్నీసా, మహేందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, అజిత్ కుమార్, అహ్మద్ తదితరులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



శాయంపేట, మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య : మండలంలో ని నేరేడుపల్లి గ్రామానికి చెందిన గునిగంటి సారంగపాని తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు నేరేడుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు సోమవారం సారంగ పాణి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం శాయంపేట మండల మాజీ అధ్యక్షుడు ఆకుతోట సమ్మిరెడ్డి,కో–ఆప్షన్ సభ్యులు రేవురి వెంకట్రామ్ రెడ్డి,పోరండ్ల చరణ్ లు బాధిత కుటుంబానికి 2000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఎల్లవేళల అందుబాటులో ఉంటామని, తమవంతుగా సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ బోమ్మెన రమేశ్,మాజీ ఉప సర్పంచ్ పల్లె లక్ష్మయ్య, మాజీ వార్డు మెంబర్ గాజర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు శేషాల శ్రీనివాస్, తాత వెంకటరెడ్డి, ఏకెల్లి రాజయ్య,నోముల రవి, మడికొండ కుమార్, గద్ద నర్సయ్య, ఏకెల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు తీర్పుతో కనువిప్పు కలగాలి

### ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది
### తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్
### జిల్లా అధ్యక్షులు వెలిశాల శ్యామ్ మహర్



పెద్దవంగర, మార్చి 10,(సూర్య న్యూస్)ప్రణయ్ హత్య కేసులో కోర్టు ఇచ్చిన సంచలన తీర్పుతో కనువిప్పు కలగాలని తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెలిశాల శ్యామ్ మహర్ అన్నారు. 2018లో మారుతీ రావు తన కుమార్తెను ప్రణయ్ ప్రేమించాడనే కోపంతో అత్యంత కిరాతకంగా సుపారి గ్యాంగ్ తో హత్య చేయించాడు. సోమవారం ఈ కేసులో నల్లగొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదీ శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని అన్నారు. మాల కులానికి చెందిన యువకుడిని కోట్ల రూపాయలు ఖర్చు చేసి హత్య చేయించే మతోన్మాదుల వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు.

2018లో వైశ్య కులానికి చెందిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడని పెరుమాళ్ళ ప్రణయ్ అనే మాల కులానికి చెందిన దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్య చేయించిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడు.

ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత కి బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో 128 కుల దురహంకార హత్యలు జరిగాయన్నారు, మొన్నటికి మొన్న సూర్యాపేటలో వడ్లకొండ కృష్ణ ను హత్యచేసారని,నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట్ల హత్యలు చేసిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు. కుల దురహంకారులను పౌర సమాజం, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, తీవ్రంగా ఖండించాలన్నారు. నాడు మారుతిరావుకు మద్దతుగా అంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు. రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని కోరారు ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరఫున ఉన్న బంధువులు గాని,ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు. ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు, పోలీసులకు, మీడియాతో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



పాలకుర్తి, మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో మండల కేంద్రంలోని ఎస్ సి కాలనీ కి చెందిన గాయల సోమయ్య అనారోగ్యంతో ఈ నెల 1వ తేదీన మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య సోమవారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందించి వా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారుడు మధు, కోడలు రాజేశ్వరి, కూతుళ్ళు అల్లుండ్లు ఎర్ర యాకయ్య , యాకమ్మ ,మచ్చ నాగయ్య, మంజుల, గుగ్గిళ్ళ ఆనంద్, కవిత కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, గూడూరు లెనిన్, ఎండీ సలీం, పన్నీరు వెంకన్న, ఎం ఎస్, జీడి సోమయ్య, కొంగరి రాములు, సలేంద్ర సంపత్ యాదవ్, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక రాంచందర్, గాయల ఎల్లయ్య, రెహమాన్, ఎడవెల్లి ఐలయ్య, గడపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విస్నూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




పాలకుర్తి మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య) పాలకుర్తి మండలం విస్నూర్ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా అభినయించిన అపూర్వ సంఘటనలు జరిగాయి. విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధించినారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ గా మాతిక్, జిల్లా విద్యాశాఖ అధికారిగా హర్షిత్, మండల విద్యాశాఖ అధికారిగా చరణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా నిహారిక ఇతర విద్యార్థిని విద్యార్థులు విద్యా బోధనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధురి, ఉపాధ్యాయులు భాస్కర్,రాజేంద్రప్రసాద్,శిల్ప, ఉజ్వల దేవి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 14 ఏళ్ల పోరాటం తర్వాత టీచర్ల మయ్యాం

### - డీఎస్సీ 2008 సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగు భాస్కర్



మరిపెడ,మార్చి 10,మేజర్ న్యూస్(సూర్య):14 ఏళ్ల పోరాటం ఫలితంగా ప్రభుత్వం కాంట్రాక్టు పద్దతిలో తమను టీచర్లుగా నియమించిందని డీఎస్సీ 2008 సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరుగు భాస్కర్ అన్నారు.మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని డీఎస్సా 2008 కాంట్రాక్టు టీచర్ల ఆధ్వర్యంలో మరిపెడ ఎంఈవో అనితాదేవిని ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈవోకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్,లలిత. శ్రీదేవి,క్రాంతి, ఉపాధ్యాయులు జనార్ధన్, శేఖర్ పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు



హసన్ పర్తి, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ మీసర కొండ సాంబయ్య తండ్రి మీసర కొండ నరసయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ లు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్నా ప్రభాకర్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి మండల అధ్యక్ష ఎన్నిక ఏకపక్షంగా జరిగిందని ఆరోపించిన సాంబయ్య

శాయంపేట, మార్చి10, మేజర్ న్యూస్ సూర్య : శాయంపేట మండల పద్మశాలి అధ్యక్ష ఎన్నిక మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం భవనంలో ఆదివారం నిర్వహించగా పోటీలో ఉన్న తనను కాదని జిల్లా కమిటీ ఏకపక్షంగా వ్యవహరించి కొప్పుల గ్రామానికి చెందిన సామల మధుసూదన్ కు కట్టబెట్టారని, అది ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నిక కాదని, అట్టి ఎన్నిక చెల్లనేరదని పోటీలో ఉన్న వంగరి సాంబయ్య ఆరోపించారు. సోమవారం మండల కేంద్రంలోని చేనేత భవనంలో పద్మశాలి గ్రామ శాఖ కమిటీ సభ్యులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాపరంగా మండలంలోని శాయంపేట గ్రామంలో పద్మశాలి కులస్తులు అధికంగా ఉంటారని జనాభాపరంగా అధ్యక్ష స్థానాన్ని మండల కేంద్రానికి ఇవ్వకుండా గ్రామస్థాయిలో ఉన్న మధుసూదన్ కి ఇవ్వటమేంటని జిల్లా కమిటీని ప్రశ్నించారు. అనంతరం గ్రామ శాఖ అధ్యక్షులు బాసని ప్రకాష్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఏకపక్షంగా ఎన్నుకోబడిన పద్మశాలి మండల కమిటీతో మండల కమిటీతో శాయంపేట గ్రామ కమిటీకి ఎలాంటి సంబంధం లేదని, శాయంపేట గ్రామ పద్మశాలి కుల బంధువులకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో చేనేత సహకార సంఘ డైరెక్టర్లు బుర లక్ష్మీనారాయణ, రంగు ఆనంద,దిడ్డి ప్రభాకర్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్, మారుతి, సభ్యులు రమేష్, వల్పదాసు రాము, వడ్డేపల్లి శ్రీనివాస్, చిందం రవి, కందగట్ల సంతోష్, చంద్ర ప్రకాష్, శ్రీధర్, రాజు, రాజ్ కుమార్, పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## పాలకుర్తి కి రక్షితకు రాష్ట్ర స్థాయి అవార్డు



పాలకుర్తి మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య)అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా టి.యు.సి.పి.ఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డుల ప్రధాన ఉత్సవం హైదరాబాదులో నారాయణగూడ బాప్టి చర్చిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని టి.యు.పి.సి.ఏ కమిటీ మెంబర్స్ మహిళా విభాగం సాల్మన్ రాజు, శ్రీ కె హేమలత, శాలిని ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో అవార్డులతో వారి యొక్క సేవలను అభినందిస్తూ శాలువాలతో సత్కారం, అవార్డులు ఇచ్చారు. అందులో భాగంగా పాలకుర్తి మండల కేంద్రానికిప్రత్యేకమైన అవార్డు ఇవ్వడం జరిగింది. శ్రీ అనంతోజు రక్షిత ఇవాంజెల్ ను గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగింది. దీనికి ప్రత్యేకమైన ఆహ్వానితులుగా సినిమా హీరో సుమన్ హాజరయ్యారు. ఆయా రంగాలలో ప్రముఖులైను ఆహ్వానించి వారి చేతుల మీదుగా అవార్డు ప్రధాన ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా రక్షిత మాట్లాడుతూ ఈ అవార్డు మాకెంతో ఆనందదాయకం. మమ్మల్ని గుర్తించి ఆ కమిటీ సభ్యులకు ప్రత్యేక ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రైవేటుకు దీటుగా కల్వల మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల ప్రచారం




### ప్రవేశాల కోసం ప్ల కార్డ్స్ తో బైక్ ర్యాలీ..

కేసముద్రం, మార్చి 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం కల్వల మోడల్ స్కూల్ లో రానున్న విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రవేశాలు పెంచేందుకు పాఠశాల ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఆధ్వర్యంలో సోమవారం నెల్లికుదురు మండలంలోని చెట్ల ముప్పారం,ఇనుగుర్తి తిమ్మంపేట వరకు దాదాపు 20 కిలోమీటర్ల దూరం బైక్ ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ మోడల్ స్కూల్ లో 2025 – 26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి లో 100 సీట్లు, 7,8,9వ, తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు నోటిఫికేషన్ విడుదల అయిందని తెలిపారు. జనవరి 6వ తేదీ నుండి మార్చి 20వ తేది వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేసుకున్నవారికి ఏప్రిల్ 20న పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు రుసుము ఎస్సీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ.125, ఇతర విద్యార్థులకు రూ.200 చెల్లించాలన్నా రు. పరీక్ష హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 20న ఉదయం 10.00 నుండి 12.00 గంటల వరకు అడ్మిషన్ టెస్ట్ నిర్వహించ నున్నట్లు తెలిపారు. విద్యార్థులు,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ నవీన్ కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు శ్వేత, జయరేక, వీరబాబు, దుర్గాప్రసాద్, రమేష్ , సురేందర్, నరసయ్య, పూర్ణ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోశాలను సందర్శించిన వివిధ హిందూ సంఘం నాయకులు






పాలకుర్తి మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల కాలంలో గోశాల నిర్వాహకుని నిర్లక్ష్యం వల్ల గోవులు చనిపోతున్న విషయమై తెలుసుకొని గోసంరక్ష ప్రముఖ గుమ్మడవెల్లి శ్రీనివాసు, రాష్ట్రీయ హిందూ పరిషత్ అధ్యక్షులు భూపాల్, లీగల్ కమిటీ ప్రముఖ అడ్వకేట్ అనిత ఠాకూర్, హిందూ పరిరక్షణ సమితి ముక్క స్వామి, గో సంరక్షణ ఘనపూర్ డివిజన్ ప్రముఖ్ పసునూరి సందీప్,జనగామ ప్రముక్ నగేష్ లు అట్టి గోశాల సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోవులకు కనీస సౌకర్యాలు లేకపోవడం వలనే అవి చనిపోయయాని చనిపోయిన గోవులను , అమానుషంగా పాడుబడిన బావులలో మరియు చెరువుగుంతలలో వేయడం అమానుషమైన విషయమని వారు అన్నారు.ఏలాంటి పర్మిషన్ లేకుండా గోశాలను నిర్వహిస్తూ కనీసం త్రాగునీరు మరియు ఆహారం గడ్డి అందుబాటులో లేకపోవడం ఇది వాటి మరణానికి కారణమయ్యాయని అన్నారు.ఇలాంటి సంఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకోగలరని ..అర్హులైన రైతులకు ఇచేలా చూడగలరని కోరుతూ పాలకుర్తి స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై దూలం పవన్ కుమార్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు దుంపల సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పొలం బాట పట్టిన విద్యుత్ అధికారులు




శాయంపేట, మార్చి 10, మేజర్ న్యూస్ సూర్య : ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఆపరేషన్ లో భాగంగా హనుమకొండ జిల్లా డి ఈ స్వామి నాయక్ తో కలిసి సోమవారం శాయంపేట మండల విద్యుత్ అధికారులు పొలం బాట ప్రోగ్రాం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా డి ఈ స్వామి నాయక్ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలకు లైన్లలో ఏవైనా కంప్లికేటెడ్ గా ఉంటే వాటిని సరిచేసి, విద్యుత్ సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని,విద్యుత్ తీగల కు చెట్లు కొమ్మలు అడ్డుగా ఉన్నట్లయితే వాటిని తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడడం జరుగుతుందన్నారు. రైతులకు విద్యుత్ సౌకర్యం లో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడటమే పొలం బాట కార్యక్రమంలో భాగమని తెలిపారు. ఈ ప్రోగ్రాంలో పరకాల ఏడిఈ దేవేందర్, ఏ ఈ చందులాల్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల పొలం బాట





## పాల్గొన్న జిల్లా రూరల్ డివిజన్ ఇంజనీర్ సామ్య నాయక్..

నడికుడ మార్చి 10 మేజర్ న్యూస్ సూర్య: నడికుడ మండల విద్యుత్ అధికారులురైతులకు మెరుగైన , ఉత్తమమైన సేవలు అందించడంలో భాగంగా విద్యుత్ అధికారులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి అక్కడ ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారించే కార్యక్రమం నడి కూడా మండలం కంటత్మకూరు గ్రామంలో "విద్యుత్ అధికారుల పొలం బాట" కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హన్మకొండ రూరల్ డివిజనల్ ఇంజనీర్ సామ్య నాయక్ హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడివిజన్ పరిధిలో ఇప్పటి వరకు పొలంబాట కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఇందులో వంగిన స్థంబాలు, లూజ్ లైన్లు ,మధ్య స్థంబాలు ఏర్పాటు చేశామని డి.ఈ చెప్పారు. ట్రాన్స్ఫార్మర్ల ఫేల్యూర్లు కాకుండా సరిగ్గా ఎర్తింగ్ ఉండేటట్లు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని రైతులకు అవగాహనా కల్పిస్తున్నామని, కెపాసిటర్లు అమర్చడం ద్వారా మోటార్లు మరింత కాలం మన్నిక గా ఉండేందుకు దోహద పడుతాయన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదన్నారు. ఆటో స్టార్టర్లు కూడా తొలగించాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు .అలాగే జీరో విద్యుత్ ప్రమాదాల లక్షంగా సర్కిల్ లోని డి.ఈ టెక్నికల్ ఆధికారులను సేఫ్టీ అధికారులుగా నియమించామని , రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణకు విస్తృత ప్రచారం కలిపించి చైతన్యం కలిపిస్తున్నారని వివరించారు . రైతులు , వినియోగదారులు ఎట్టి పరిస్థితిల్లో స్వంతంగా విద్యుత్ పనులు చేయకూడదని కోరుతున్నామన్నారు . ఇందులో తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ల గద్దెల ఎత్తు పెంచామన్నారు . ప్రమాద భరితంగా ఉన్న డబల్ ఫీడింగ్ , లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను తనిఖీలు చేపట్టి వాటిని సరిచేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకు డబల్ ఫీడింగ్ , లో లెవెల్ లైన్ క్రాస్సింగ్స్ లను మార్చామని తెలిపారువిద్యుత్ వలన ఇబ్బందులు తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయాలని కోరుతున్నామన్నారు.ఎల్లప్పుడూ రైతులకు అత్యుత్తమ సేవలు అందించడానికి కంకణ బద్ధులై పనిచేస్తున్నామని తెలిపారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ.







## ఎంపీపీ ఎస్ సీతానగరం పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

### -పిల్లల్లో చిన్ననాటి నుండే బయాన్ని పోగొట్టాలి

### - ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్

గూడూరు మార్చి 10 మేజర్ న్యూస్( సూర్య ): మండలంలోనిసీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో సోమవారం రోజున స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం పాఠశాలప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా వి అక్షయ,ఉపాధ్యాయులుగా సిహెచ్ .నీహారిక, సిహెచ్ . తన్సిక, వ్యాయామఉపాధ్యాయులుగా ఎన్ .బాల కృష్ణ చక్కగా విధులు నిర్వహించారని అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పిల్లలు స్వయంగా పాఠాలు బోధించడం వలన వారిలో భయం తొలిగి స్వేచ్చ పూరితంగా ఉంటారని భవిష్యత్ లో వాటికి ఒక మధురానుభూతి గా మిగులుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మేడం శ్రీలత, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## ఖిల్లా వరంగల్ లో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం



వరంగల్ ప్రతినిధి మార్చి10 మేజర్ న్యూస్(సూర్య)ఖిల్లా వరంగల్ రంగసాయిపేట్ జంక్షన్ లో భారతదేశ సంఘ సంస్కర్త, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి పూలే 128వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆర్ట్ కుమార్ అధ్వర్యంలో సావిత్రి పూలే చిత్రపటానికి పుష్పాలంకరణ చేసి శ్రద్ధాంజాలి ఘటించారు. అనంతరం మాట్లాడుతూ సావిత్రి పూలే గొప్ప ఆదర్శ ప్రాయురాలని ఆమె ఆశయ సాధనలో మనందరం ముందుండాలని ఆమె భారతీయ సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూలే సామాజిక న్యాయవేదిక అధ్యక్షులు,కెడల ప్రసాద్, కత్తెర పల్లి దామోదర్,లిటిల్ లారెన్స్ స్కూల్ ప్రిన్సిపల్ సింగారపు రాజ్ కుమార్, సామాజికవేత్త మంద స్వామి బీసీ నాయకులు ఎనబోతుల లక్ష్మీనారాయణ, వేల్పుగొండ రాజేష్, హరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో



భీమదేవరపల్లి, మార్చి 10(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ సునీత రాణి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన, క్రమశిక్షణ, మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించే వివరాలు తెలుసుకున్నారు. ఇందులో సి ఆర్ పి మాడుగుల హిమాసాగర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## హెూంగార్డుల కమ్యూనిటీ హాల్ కు 15 వేల రూపాయలు అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా హెూం గార్డుల అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో హెూంగార్డుల కమ్యూనిటీ హాల్ కొరకు మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ సోమవారం రోజున 15 వేల రూపాయలను అందజేశారు ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి.మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి మహబూబాబాద్ జిల్లా హెూంగార్డుల అసోసియేషన్ అధ్యక్షులు జన్ను జంపయ్య గారు జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రసమల యాకయ్య. యూత్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ నాయకులు హెూంగార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

### మాలల ఒత్తిడికిలోనయే ప్రభుత్వం ఫలితాలు ప్రకటించింది ధర్మసాగర్ లో ఎమ్మార్పీఎస్ రెండో రోజు దీక్ష



ధర్మసాగర్ మార్చి 10 (మేజర్ న్యూస్) మాలల ఒత్తిడిలోనై రాష్ట్ర ప్రభుత్వం పోటీ పరీక్షల ఫలితాలను విడుదల చేసిందని ఎమ్మార్పీఎస్ నాయకుడు బొడ్డు దయాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోంపల్లి అన్వేష్ అధ్యక్షతన రెండవ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యుడు దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడిలోనై పోటీ పరీక్షల ఫలితాలను వెల్లడించారని వారు విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రిగా నేనే ఉంటా ఏబిసిడి వర్గీకరణ చేసినా కానీ ఉద్యోగాలు నియామకాలు చేపడతా అన్న ముఖ్యమంత్రి మాట తప్పడని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్, నాయకులు చిలుక వీరరావ్ మాచర్ల రవి పుట్ట ప్రశాంత్, బొడ్డు రామనాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాత సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి



గూడూరు మార్చి 10 మేజర్ న్యూస్ (సూర్య) మండల కేంద్రంలో మాతా సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతిని సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నాంది రామయ్య హాజరై పూలమాల అలంకరించిన అనంతరం మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త ,ఉపాధ్యాయిని, రచయిత్రి, ఆమె నిమ్మజాతి వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన గొప్ప వీరవనిత, భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన ధీరశాలి సావిత్రిబాయి పూలే అన్నారు. మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా సావిత్రిబాయి పూలే జ్యోతిబాపూలే దంపతులు పోరాటం చేశారన్నారు. అనంతరంకత్తి స్వామి–: మాట్లాడుతూ నేటి యువత సావిత్రిబాయి పూలే మార్గంలో పయనించి ఉన్నత విద్యను అభ్యసించాలని ప్రజాసేవ ,సామాజిక కార్యక్రమాలలో బాధ్యతగా భావించి ప్రజాభివృద్ధికి దోహదపడాలన్నారు .సమాజంలో జరుగుతున్న చెడు మార్గం నుండి మంచి మార్గానికి బాటలు వేయడానికి నేటితరం యువత ముందుండాలని కోరారు .ఈ కార్యక్రమంలో సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మోకాల వెంకన్న, మండల అధ్యక్షులు చుంచ బాలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులకు పెండింగ్ నిధులు కేటాయించి, పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలి



**సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 16న స్టేషన్ ఘన్ పూర్ పర్యటనకు వచ్చే ముందే రిజర్వాయర్ పనులకు పెండింగ్ నిధులు కేటాయించాలి**

**సాగునీరు అందక వరి పంటలు ఎండిపోవడంతో రైతు తీవ్రంగా నష్టపోయారని, వారికి ఎకరాకు 50వేల వరకు నష్టపరిహారం అందించాలి**

**ఎకరాకు 50వేల నష్టపరిహారం ఇవ్వాలనే డిమాండ్ తో ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ ల ముట్టడి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**


పాలకుర్తి మార్చ్ 10 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తిలో నిర్మిస్తున్న రిజర్వాయర్ పనులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సిపిఎం రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీతో కలిసి పరిశీలించారు. పాలకుర్తి రిజర్వాయర్ పనులు నత్తనడక సాగుతున్నాయని, పాలకులు నీళ్లు అందిస్తామని మోసం చేస్తున్నారని, నిర్మాణ పనుల పేరుతో కట్టను తెంపడంతో రైతులకు సాగునీరు అందక తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 16న స్టేషన్ ఘన్ పూర్ పర్యటనకు వచ్చే ముందే రిజర్వాయర్ పనులకు పెండింగ్ నిధులు కేటాయించాలని కోరారు. రిజర్వాయర్ పనులు పూర్తి అయితే 7,500 ఎకరాలకు సాగు మీరు అందుతుందని, దీనిపై ప్రభుత్వం ప్రతేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ ప్రాంతంలో సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారికి ఎకరాకు 30వేల నుండి 50వేల వరకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్చి నెలలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అయిన 2లక్షల రైతు రుణమాఫీ, ఇందిరమ్మ రైతు భరోసా, కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు 12వేలు, మహిళలకు 2500, ఇందిరమ్మ ఇంటి నిర్మాణం, దళిత, గిరిజన కుటుంబాలకు 12లక్షల ఆర్థిక సహాయం వంటి హామీలపై వచ్చే బడ్జెట్ లో ప్రభుత్వం నిధులు కేటాయించేలా గ్రామ గ్రామాన సర్వే నిర్వహించి, వచ్చే బడ్జెట్ లో కేటాయింపుకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. గ్రామాల్లో ప్రజా సమస్యలను సిపిఎం పార్టీ గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తుందన్నారు. జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు సాగునీరు అందాకపోవడంతో జనగామ జిల్లాలో 40% పంటలు ఎండిపోయాయని, రైతులకు ఎకరాకు 50వేల నష్టపరిహారం ఇవ్వాలనే డిమాండ్ తో ఈనెల 13న జిల్లా కలెక్టరేట్ ఆఫీసులను ముట్టడి చేయనున్నట్లు చెప్పారు. అనంతరం పాలకుర్తిలో అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల రామచంద్రం కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా రాజీవ్ చౌరస్తాలోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సభ్యులు ఎండి అబ్బాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, సుంచు విజేందర్, చిట్యాల సోమన్న, ఎండి షబానా, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, జి రాజు, సోమ అశోక్ బాబు, సోమసత్యం, ఎదునూరి మదార్, మూస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, మంజుల, శంషాద్దీన్, యాకయ్య, ఎన్ శ్రీను, చెరిపెల్లి కొమురయ్య, మచ్చుపడు సోమయ్య, సోమన్న లతో పాటుగా వివిధ గ్రామాల మండల నాయకులు పాల్గొన్నారు.

# అంగడి వేలంలో గోల్‌మాల్



### పట్టింపులేని ప్రభుత్వ అధికారులు.

నర్సింహుల పేట ఫిబ్రవరి 10 సూర్యా మేజర్ న్యూస్. అంగడి వేలంలో గోల్మాల్, పట్టింపులేని ప్రభుత్వ అధికారులు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో కిన్నెర యాకయ్య, పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కారోబార్ రమేష్ ల సమక్షంలో మండల కేంద్రంలో ఒక సంవత్సరం వారాంతపు సంతాకు వేలంపాట నిర్వహించేందుకు ఆసక్తి కలవారు 50వేల రూపాయల రుసుము చెల్లించి అంగడి వేలం పాట పాడాలని సూచించగా 15 మంది సభ్యులు 50వేల రూపాయలు రుసుము చెల్లించి అంగడి వేలంపాట పాడారు. అందులో పేరు లేని వ్యక్తి కొత్త వెంకటయ్య సన్నాఫ్ రామచంద్రయ్య గ్రామం కౌసల్యదేవుపల్లి కి చెందిన వ్యక్తి 16 లక్షల 55వేలకు దక్కించుకున్నారు. ఈ విషయంపై వివిధ గ్రామాల నుంచి



అంగడి వేలంలో పాల్గొన్న వ్యక్తులు 50 వేల రుసుము చెల్లించకుండా అంగడి వేలం దక్కించుకోవడంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంగడి వేలం గోల్మాల్ పై ప్రభుత్వ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని కోరారు.

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కు వీడుకోలు

### ఘనంగా సత్కరించిన తోట బాబన్న




వరంగల్ ప్రతినిధి మార్చి10 మేజర్ న్యూస్(సూర్య)వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు బదిలీ పై వెళ్ళుతున్న సందర్భంగా కమిషనరేట్ పోలీస్ అధికారులు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ క్వార్టర్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ తోట బాబన్న పోలీస్ కమీషనర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఒఎస్డీగాను, ఎస్పీగా కమిషనర్ పనిచేయడం జాతిగిందని తెలిపారు. ఎలాంటి పని అయిన విజయవంతంగా పూర్తి చేయడంలో కమీషనర్ సక్సెస్ సాధించారాని ఇలాంటి అధికారులు అరుదుగా వస్తారని అన్నారు. అయనను పూలతో అలంకరించిన వాహనంలో ఘనంగా వీడ్కోలు పలకడం ఆయనకు అధికారుల్లో ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు.

## సమీకృత గురుకులాలకు బడ్జెట్ కేటాయించడం హర్షనీయం.

### - సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి.



కురవి మార్చి 10,మేజర్ న్యూస్ (సూర్య ):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల ఏర్పాటులో భాగంగా 55 పాఠశాలలకు ,11 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను విడుదల చేయడం హర్షనీయమని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు. ప్రతిష్టాత్మకమైన పాఠశాల ను డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం లో మొదటి విడత లోనే ఏర్పాటు చేయడానికి భూమి పూజ చేసి తొలి విడుత బడ్జెట్ లోనే నియోజకవర్గానికి కేటాయించిన స్కూలు ఉండే విధంగా కృషిచేసిన, డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డికృతజ్ఞతలు తెలియజేశారు.

## కొత్తపల్లిలో పాడి ఆవు మృతి



భీమదేవరపల్లి, మార్చి 10(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి లో రేణిగుంట్ల భాగ్య కు చెందిన పాడి ఆవు అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందింది. ఆవు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సంబంధిత 1962 వెటర్నరీ అంబులెన్స్ కు ఉదయం ఫోన్ చేసి చెప్పినా, సాయంత్రం అయినా రాలేదని బాధిత మహిళా రైతు వాపోయింది. సకాలంలో వైద్య సేవలు అందించకపోవడంతో పరిస్థితి విషమించి ఆవు మృతి చెందిందని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఆవు రోజుకు 14 లీటర్ల పాలు ఇస్తుందని,ఆవు మృతితో ఆర్థికంగా నష్టపోయానని బోరున విలపించింది. 1962 వెటర్నరీ అంబులెన్స్ సిబ్బంది సకాలంలో స్పందించకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# తెలంగాణ ఉద్యమంలో కీలక ఘట్టం మిలియన్ మార్చ్



### మిలియన్ మార్చ్ లో పాల్గొని నేటికీ 14 ఏళ్లు అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న ఉద్యమకారులు

భీమదేవరపల్లి, మార్చి 10(మేజర్ న్యూస్ సూర్య):తెలంగాణ మలిదశ ఉద్యమంలో అత్యంత కీలకమైన ఘట్టాల్లో ఒకటైన మిలియన్ మార్చ్ కు నేటితో 14 ఏళ్లు పూర్తి అయ్యాయని మండల జేఏసీ నాయకులు గుర్తు చేసుకున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సోమవారం తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ఉవ్వెత్తిన ఎగసిన ఉద్యమ ప్రస్థానం 'మిలియన్ మార్చ్'అని వ్యాఖ్యానించారు. లక్షలాది తెలంగాణ ఉద్యమకారులు ట్యాంక్ బండ్ పై గర్జించిన అపురూప సన్నివేశాలు ఇప్పటికీ కళ్ళ ముందు మెదులుతున్నాయని అన్నారు. ప్రపంచ ప్రజా ఉద్యమాల చరిత్రలో తెలంగాణ ఉద్యమం చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. ఇందులో ఉద్యమ నాయకులు డ్యాగల సారయ్య, లక్ష్మారెడ్డి, చెప్యాల ప్రకాష్, మాట్ల వెంకటస్వామి, ఎదులాపురం తిరుపతి, వంగ రవి, బేరి యాదగిరి, మండల సురేందర్, అప్పని బిక్షపతి, ఉమామహేశ్వర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి




## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు

భీమదేవరపల్లి, మార్చి 10(మేజర్ న్యూస్ సూర్య):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాదిగలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని ముల్కనూరులో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై చట్టం వచ్చేదాకా రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలన్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ లేకుండా ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారని ప్రశ్నించారు. దీంతో దళితుల్లోని అన్ని కులాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. వర్గీకరణ చట్టం వచ్చేవరకు నిరవధిక దీక్షలు విరమించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఇందులో ప్రజా సంఘాల నాయకులు డ్యాగల సారయ్య, చెప్యాల ప్రకాష్, రేణిగుంట్ల బిక్షపతి, కడారి ప్రభాస్, తూముల స్వామి, తాడూరి చిరంజీవి, వేల్పుల పాపక్క, గడిపే అరుణ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.